ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు

5

ఆదివారం 23 మార్చి 2025



ఆంధ్రజ్యోతి నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా కార్యక్రమంలో డ్రా తీస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఐజీ త్రిపాఠి, డీజీఎం సూదా రామచంద్రరావు, ఎడిషన్ ఇన్‌చార్జి సూర్య దేవర సాంబశివరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరరావు



మొదటి బహుమతి విజేతకు ఫోన్‌చేసి మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



డ్రా తీస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ఆంధ్రజ్యోతి.. అదృష్టవంతులు

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 128 మందిని వరించిన బహుమతులు
- డ్రా తీసి విజేతలకు ఫోన్ చేసి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని సర్'ప్రైజ్'
- తొలి విజేతకు బైకు, రెండో విజేతకు రిఫ్రిజిరేటర్, మూడో విజేతకు కలర్ టీవీ
- విశిష్ట అతిథులుగా హాజరైన ఐజీ త్రిపాఠి, హోమియో వైద్యుడు ఓపీ రమణ

అట్టహాసంగా కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా

గుంటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి పత్రిక 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులో నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రాలో అదృష్టవంతులను బహుమతులు వరించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాతిపదికన గుంటూరులోని వెంగళాయపాలెం యూనిట్ కార్యాలయంలో శనివారం లక్కీ డ్రా పాఠకులు, ఏజెంట్ల సమక్షంలో అట్టహాసంగా జరిగింది. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ప్రముఖ హోమియో వైద్యుడు ఓవీ రమణ విశిష్ట అతిథులుగా హాజరై విజేతలను ఎంపిక చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చందాదారులు కార్యాలయనికి 25 వేల కూపన్లను పంపారు. వాటి నుంచి తొలి విజేతకు సంబంధించి కూపన్ కేంద్ర మంత్రి పెమ్మసాని తీయగా యడ్లపల్లి గౌరి అనే పాఠకు రాలిని అదృష్టం వరించింది. వెంటనే ఆమె మొబైల్‌కు పెమ్మ సాని ఫోన్ చేసి అమ్మా... మీరు ఆంధ్రజ్యోతి పాఠకులు కదా.. మీకు లక్కీ డ్రాలో బైక్ వచ్చింది అని చెప్పారు. దీంతో ఆమె అమితానందంతో పెమ్మసానికి కృతజ్ఞతలు తెలిపారు. మీరు తొలుత నాకే థాంక్స్ చెప్పాలంటూ సరదాగా పెమ్మసాని సంభాషించారు. ఆ తర్వాత ద్వితీయ బహుమతి కోసం కూపన్ తీయగా సయ్యద్ బీ బిహారీసాహెబ్ విజేత

విజేతలు వీరే..

- **మోటార్ బైక్ :** యడ్లపల్లి గౌరి, 6-19, కోస్టల్ బ్యాంకు దగ్గర, తక్కెళ్ళపాడు, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా.
- **185 లీటర్ల రిఫ్రిజరేటర్:** బిహారీసాహెబ్, 5-17/2, మెయిన్‌రోడ్డు, పిన్నెల్లి, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
- **32 అంగుళాల కలర్ టీవీ:** దోరడ్ల సుజాత, బృందావనం అపార్ట్‌మెంట్(303), నారాయణపురం, 2వ లైన్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

య్యారు. ఆయనకు కూడా కేంద్ర మంత్రి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. మూడో బహుమతి కోసం కూపన్‌ని ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి తీయగా దోరడ్ల సుజాత విజేతగా ఎంపికయ్యారు. కార్యక్రమానికి హాజరైన పాఠకులు, ఏజంట్లు మరో 125 మందికి కన్సోలేషన్ బహు మతులు ఇచ్చేందుకు లక్కీ డ్రా తీశారు.

త్వరలో బహుమతుల పంపిణీ

విజేతలు 128 మందికి త్వరలోనే బహుమతులను అందజేస్తామని ఆంధ్రజ్యోతి డీజీఎం సూదా రామచంద్రరావు తెలిపారు. త్వరలో ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల పాఠకులకు జరగబోయే డ్రాలో బంపర్ బహుమతులుగా రెండు మారుతి స్విఫ్ట్ కార్లకు విజేతలు ఎంపిక జరుగుతుందన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆంధ్రజ్యోతి పాఠకులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పాఠకులు పత్రిక చందాదారులైనందుకు కృతజ్ఞతగా సుమారు రూ.కోటి విలువ చేసే బహుమతులను ఈ లక్కీడిప్ ద్వారా ఇస్తుండటం అభినందనీయమన్నారు.



విజేతలకు, ఆంధ్రజ్యోతి పాఠకులకు పెమ్మసానితో పాటు ఐజీ త్రిపాఠి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి గుంటూరు ఎడిషన్ ఇన్‌చార్జి సూర్యదేవర సాంబశివరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరరావు, ఆంధ్రజ్యోతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పోస్టల్ సేవలు

- పంచాయతీ కార్యాలయాల్లోనూ పోస్టాఫీసులు
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

సత్తెనపల్లి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రతీ ఇంటికి పోస్టల్ సేవలను అందించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పట్టణంలోని రఘురామ్‌నగర్‌లో పోస్టల్ శాఖ ప్రధాన తపాలా కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శనివారం పెమ్మసాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో సేవింగ్స్ ఖాతాలను ప్రారంభించేలా పోస్టల్ ఉద్యోగులు చూడాలన్నారు. రానున్న ఒకటి రెండేళ్లలో పంచాయతీ కార్యాలయాల్లో కూడా పోస్టాఫీసులను నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క పోస్టల్ ఉద్యోగి నిబద్ధతతో పని చేయాలన్నారు. పోస్టల్ శాఖ ద్వారా రూ.13 వేల కోట్లు ఆదాయం వస్తుంటే రూ.38 వేల కోట్లు వ్యయం అవుతుందన్నారు. పార్సిల్ సేవలతో పాటు ఎరువులు, పురుగు మందులను రైతులకు అందించడం ద్వారా కూడా పోస్టల్ శాఖ ఆదాయాన్ని పెంచుకోవచ్చన్నారు. ప్రజలు పోస్టల్ సేవలను వినియోగించుకుని ఆ శాఖ అభివృద్ధికి చేయూత ఇవ్వాలన్నారు. ప్రజలందరూ ప్రమాద బీమాను తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో పేరేచర్ల నుంచి కొండమోడు వరకు రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయన్నారు. సత్తెనపల్లి నుంచి అచ్చంపేట వెళ్లే మార్గంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణం కూడా త్వరలో ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగులు పెమ్మసానిని, కన్నాలను సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ పోస్టల్ సర్కిల్ చీఫ్ పోస్టుమాష్టర్ ప్రకాష్, విజయవాడ రీజియన్ పోస్టుమాష్టర్ జనరల్ వీఎస్‌వీఆర్ మూర్తి, నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వెంకటస్వామి, సంతోష్, గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు నాగోతు శౌరయ్య, కనుమూరి బాజిచౌదరి, తాతా జయప్రకాష్‌నారాయణ, ఎలినేడి రామస్వామి, బీమినేని వందనాదేవి, మన్నవ శారదాదేవి, ఆళ్ల అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, సయ్యద్ పెదకరిముల్లా, శిరిగిరి శ్రీనివాసరావు, నూర్‌బాషా జాన్‌బాబు, ఆతుకూరి నాగేశ్వరరావు, కట్టా శంకరరావు, బండారు నాగరాజు, కోమటినేని శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.



పోస్టల్ శాఖ ప్రధాన తపాలా కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పక్కన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

రేషన్ అక్రమాలకు.. ఇక చెక్

- ఈకేవైసీ తప్పనిసరి.. నెలాఖరు వరకు గడువు
- చేయించుకోకుంటే కార్డు దారులకు సరుకుల నిలిపివేత



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రేషన్ పంపిణీలో అక్రమాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. అవకతవకలు నివారించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కార్డుదారులందరూ ఈకేవైసీ చేసుకోవాలని సూచించింది. ఈకేవైసీ చేయించుకోకుంటే కార్డుదారులకు రేషన్ నిలిచిపోయే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంటున్నారు. ఈకేవైసీకి నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. రెండు నెలలుగా ఈకేవైసీ నమోదు జరుగుతున్నా చాలా మంది కార్డుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోలేదు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 17,00,953 కార్డులు ఉన్నాయి. కార్డుదారులు చాలామంది జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. వీరు నెలల తరబడి గ్రామాలకు రావడంలేదు. ఇలాంటి వారి పేర్లు కార్డులో తొలగించకుండా ఉండాలంటే ఈకేవైసీ చేయించుకోవాలి. ఇటువంటి వారు స్థానికంగానే కాకుండా రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో ఉన్నా అక్కడి మీ సేవ, చౌకధరల దుకాణం, ఆధార్ కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకునే వెసులుబాటును కల్పించారు. అయితే ఈ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన లేదు. దీంతో ఈకేవైసీకి కార్డుదారులు పెద్దగా ముందుకు రాలేదు. ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఈకేవైపీ చేయించుకోకపోవడంతో నమోదు ప్రక్రియలో పెండింగ్ సంఖ్య ఎక్కువుగా ఉందని అధికారులు చెబుతున్నారు.

డీలర్లపై బాధ్యత..

రేషన్‌కార్డులోని సభ్యులందరూ ఈకేవైసీ చేయించుకునేలా డీలర్లు వారిళ్ల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పించి నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. సచివాలయాల పరిధిలో క్లస్టర్ల వారీగా ఈకేవైసీ పెండింగ్ జాబితాను అధికారులు డీలర్లకు అందజేశారు. కార్డు దారులందరికీ ఈకేవైసీ చేయించాలని డీలర్లకు రెవెన్యూ శాఖ బాధ్యతలు అప్పగించింది. ఈ నెలాఖరులోగా ఈకేవైసీని నూరు శాతం పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. రేషన్ డీలర్లు, తహసీల్దార్లు, డీఎస్‌వోలు లాగిన్లలో ఈకేవైసీ వివరాలు అందుబాటులో ఉంచారు. గ్రామ, వార్డు సచివాలయాల మొబైల్ యాప్, రేషన్ షాపులోని ఈ-పోస్ పరికరాల ద్వారా ఈకేవైసీ అప్‌డేట్ చేసుకునే సౌకర్యం కల్పించారు. ఐదేళ్ల లోపు పిల్లలు మినహా కార్డులోని సభ్యులందరూ ఈకేవైసీ చేసుకోవాలని అధి కారులు సూచిస్తున్నారు. లేకపోతే కార్డుదారులకు భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. కార్డుల్లోని సభ్యులు ఈకేవైసీ చేయించుకోకుంటే సంబంధిత సభ్యుడి పేరు కార్డులో ఉండదని అధికారులు చెబుతు న్నారు. ఈకేవైసీ చేయించుకుని వారికి భవిష్యత్‌లో రేషన్ అందే పరిస్థితి ఉండదంటున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం కొత్త కార్డుల మంజూరుతోపాటు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు అవకాశం ఇవ్వనున్నది. ప్రభుత్వ పథకాలకు సంబంధించి కార్డు ఆధారంగా లబ్ధి చేకూరేందుకు ఈకేవైసీ ఉపయోగపడ నున్నది. ఈ పరిస్థితుల్లో కార్డు దారులు డీలర్ల వద్దకు వెళ్లి ఈకేవైసీ నమోదును పరిశీలించుకోవాల్సి ఉంది. ఈకేవైసీ కాకుంటే తప్పనిసరి గా ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలి.

ఆపరేషన్ గరుడలో.. రూ.18.40 లక్షల ఔషధాలు స్వాధీనం



నరసరావుపేట లీగల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలను అరికట్టడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆపరేషన్ గరుడలో నరసరావుపేటలో రూ.18.40 లక్షల ఔషధాలను స్వాధీనం చేసుకున్నట్లు డ్రగ్ కంట్రోల్ జిల్లా అధికారి సునీత శనివారం తెలిపారు. శుక్రవారం రెండు చోట్ల తనిఖీలు నిర్వహించగా బరంపేటలోని భవ్యశ్రీ మెడికల్స్‌కు సంబంధించి అనుమతులు లేని ఔషధాలను భారీగా గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎక్కడా ఎన్డీపీఎస్‌కు సంబంధించి, కాలపరిమితి దాటిన ఔషధాలు, శాంపిల్స్ లభించలేదన్నారు. ఆపరేషన్ గరుడలో ఈగల్, విజిలెన్స్, ఔషధ నియంత్రణ, పోలీసుశాఖలతో కూడిన సంయుక్త బృందం తనిఖీలు చేపడుతుందన్నారు. హై యాంటీ బయాటిక్స్, మత్తు మాత్రలను డాక్టర్ చీటీ లేకుండా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హోల్‌సేల్ ఏజెన్సీలు, రిటైల్ మెడికల్ షాపుల్లోని రశీదులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు గత 16 నెలల్లో 900 దుకాణాల్లో తనిఖీలు నిర్వహించగా నాలుగు కేసులు పెట్టామన్నారు.

ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం

- ఎస్సీ, ఎస్టీల నుంచి ఫిర్యాదుల స్వీకరణలో కలెక్టర్
- ప్రతీ నాలుగో శనివారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక

నరసరావుపేట టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రతి నెలా నాలుగో శనివారం ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి 28 మంది ఫిర్యాదుదారులు రాగా వారి నుంచి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. పరిశీలన అనంతరం సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను కలెక్టర్ అందజేసి సమస్యలను వెంటనే పరిష్కారించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన వర్గాలు, వారి సమస్యలు కోసం ప్రత్యేకంగా ప్రతి నెల నాలుగో శనివారం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా అధికారులు మురళి తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదు దారుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ పీ అరుణ్‌బాబు, ఇతర అధికారులు

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 (ఆదివారం సాయంత్రం)
సహరి : 4.53 (సోమవారం ఉదయం)

వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు

ఆర్సి.నెం. 64/2025 **షార్టు టెండరు నోటీసు** తేది: 22-03-2025

వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుంటూరు మార్కెట్ యార్డు, గుంటూరు నందు ఉన్న ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ల రిపేర్లు మరియు ఈ-నామ్ సాఫ్ట్‌వేర్‌కు అనుసంధాను నిమిత్తము అర్హత కల్గిన సంస్థల వారి నుండి టెండర్లు ఆహ్వానించడమైనది.

టెండరు షెడ్యూలు ఇచ్చుతేది: ది. 24-03-2025 నుండి 26-03-2025 సాయంత్రం గం॥5.00 వరకు

టెండరు దాఖలు తేది : ది. 27-03-2025 ఉదయము గం॥ 10.30 నుండి మధ్యాహ్నము గం॥ 1.00 వరకు

టెండరు తెరచు తేది : ది. 27-03-2025 సాయంత్రం గం॥ 4.00 లకు.

ఇతర వివరములకు మరియు టెండరు షెడ్యూళ్ళకు కార్యాలయపు పనిదినములు నందు పనివేళలలో సంప్రదించవలెను.

సం/- A. భార్గవ తేజ, I.A.S. జాయింట్ కలెక్టరు మరియు పర్సన్ ఇన్-ఛార్జీ వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుంటూరు

సం/- A. చంద్రిక, ఉన్నత శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుంటూరు

గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ వారి ప్రకటన

ఆర్.సి.నం.642/2025/హెచ్.4. తేది.22.03.2025

వేలము నోటీసు

గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ ఆధీనంలోని రేవులకు సుంకములను వసూలు చేయు హక్కును గజిట్ నిబంధనల మేరకు 2025-26 సం.నకు తేది: 01.04.2025 నుండి తేది: 31.03.2026 వరకు గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ ఉపముఖ్యకార్యనిర్వహణాధికారి గారిచే జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము గుంటూరు నందు పూర్తి చేసిన సీల్డ్ టెండర్లు ది. 02.04.2025న ఉదయం 10.00.గం.ల నుండి మధ్యాహ్నం 02.00 గం.ల వరకు స్వీకరించబడును. మధ్యాహ్నం 02.30 గం.ల నుండి బహిరంగ వేలం నిర్వహించబడును. మిగిలిన వివరములు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, గుంటూరు పని చేయు వేళలలో హెచ్ H కక్ష్య నందు లేక సంబంధిత మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	మండలము	రేవు పేరు: నుండి	రేవు పేరు: వరకు		అప్ సెట్ ప్రైస్ 12 నెలలకు 01.04.2025 నుండి తేది. 31.03.26 (రూ.లలో)	ధరావత్తు సొమ్ము (రూ.లలో)
1	అచ్చంపేట	దామర్ల, (పడవ)	కాసరబాద, కృష్ణాజిల్లా	తేది : 02.04.2025 బుధవారం మ.2.30 గం.లకు బహిరంగ వేలము జరుపబడును	3,70,000	1,24,000
2		చింతపల్లి, (పడవ)	ఇస్తేపల్లి, కృష్ణాజిల్లా		2,87,000	96,000
3		గింజుపల్లి (పడవ)	వేదాద్రి, కృష్ణాజిల్లా		3,95,000	1,32,000
4		తాడువాయి (పడవ)	రామన్నపేట, కృష్ణాజిల్లా		13,71,000	4,57,000
5		మాదిపాడు (పడవ)	ముక్త్యేశ్వరపురం, (ముత్యాల), కృష్ణాజిల్లా		18,70,000	6,24,000
6		మాదిపాడు (బల్లకట్టు)	బుగ్గమాదారం సూర్యాపేట జిల్లా.		10,35,000	3,45,000
7		పుట్లగూడెం (బల్లకట్టు)	రామన్నపేట		16,14,000	5,38,000
8	మాచవరం	గోవిందాపురం (బల్లకట్టు) (కామేపల్లి గ్రామ పరిధిలో)	చింతిర్యాల సూర్యాపేట జిల్లా.		8,32,000	2,78,000
9	అమరావతి	దిడుగు (పడవ)	ఏటూరు, కృష్ణా జిల్లా		6,96,000	2,32,000
10		ధరణికోట (పడవ)	కునికినపాడు, కృష్ణా జిల్లా		99,000	33,000
11	కొల్లిపర	వల్లభపురం (పడవ)	వల్లూరుపాలెం, కృష్ణా జిల్లా		1,11,000	37,000

సం/- ముఖ్యకార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, గుంటూరు

భయాన్ని వీడి లక్ష్యాలను సాధించాలి

- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని
- ముగిసిన 'చలపతి మహోత్సవ్'



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, హీరాలాల్ సమారియా

తాడికొండ(మోతడక) మార్చి 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు భయాన్ని వీడి లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. చలపతి విద్యా సంస్థలు స్థాపించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాలుగు రోజుల నుంచి జరుగుతున్న చలపతి మహోత్సవ్ ముగింపు వేడుకలు శనివారం మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాలల వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయం నీ కలలను మింగేస్తుంది.. బద్ధకం నీ లక్ష్యాలను చంపేస్తుంది... అనుమానం నీ నమ్మకాన్ని నాశనం చేస్తుంది... నమ్మిన విషయాన్ని భయపడకుండా అమలు చేసిన వ్యక్తి వ్యవస్థగా మారగలడని పేర్కొన్నారు. ఆరోజుల్లో మాకు గాని, నాకంటే పెద్దవారికి గాని ఇప్పుడు ఉన్నంత విషయ పరిజ్ఞానం లేదన్నారు. సమాజం గురించి చెప్పే వాళ్ల లేరన్నారు. కానీ ఇప్పటి విద్యార్థులకు ఎక్కడ లేనటువంటి టూల్స్ యాక్సెస్ అందు బాటులో ఉన్నాయని తెలిపారు. వైవీ ఆంజనేయులు బిల్డింగ్స్ నిర్మించలేదని.. తనకున్న విజ్ఞానంతో బిల్డర్లను తయారు చేశారన్నారు. విద్యార్థులు తలుచుకుంటే ఒక మహాత్మా గాంధీ, ఒక నరేంద్ర మోడీ అలాగే నారా చంద్రబాబునాయుడు కూడా కావచ్చునని తెలిపారు. గ్రోత్ మైండ్ సెట్ అంటే మనతో పాటు మన చుట్టూ ఉన్నవాళ్లు కూడా విజయవంతులు అయినప్పుడే అని అన్నారు. ఏ విషయంపైనైనా సరే ఇతరులపై ఆధారపడవద్దు అని చెప్పారు. విద్యార్థులు పాజిటివ్ ఎనర్జీని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ హీరాలాల్ సమారియా, విశ్రాంత డీజీపీ ఎం. మాలకొండయ్య, చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు, బీజేపీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరి వై సుజిత్‌కుమార్, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువ వైద్యుడు మృతి

పెళ్లి జరిగిన 9 రోజులకే ఘటన



భార్య లావణ్యతో డాక్టర్ శివాచారి (ఫైల్)

పెదకాకాని, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కాళ్ల పారాణి ఆరకముందే ఒక యువ వైద్యుడు మృతి చెందాడు..... కోటి ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన ఆ యువ వైద్యుడు మృత్యువాత పడ్డాడు.... వివరాల్లో కెళ్తే ఒంగోలు నగరానికి చెందిన శివాచారి(32) అనే యువకుడు డాక్టర్‌గా పీజీ చదువుకుని పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలోని ఆస్పత్రికి వైద్యులుగా వచ్చారు. గుంటూరులో నివాసం ఉంటూ గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తూ ఎందరో పేదలకు వైద్య సేవలు అందించి రోగుల మనసులు దోచుకున్నాడు. కుటుంబ పెద్దలు లావణ్య అనే వైద్యురాలితో ఈనెల 13న ఒంగోలులో ఘనంగా వివాహం జరిపించారు. కొత్త భాగస్వామితో జీవితాన్ని ప్రారంభించిన డాక్టర్ శివాచారి రెండు రోజుల క్రితం అర్ధరాత్రి అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని వైద్య చికిత్స కోసం విజయవాడలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. హార్ట్ స్ట్రోక్ రావడంతో గుండెకు ఆపరేషన్ చేశారు.. అయినా ఆయన కోలుకోలేకపోయారు. ఆపరేషన్ జరిగిన కొన్ని గంటలకే మృతి చెందాడు. పెళ్లి జరిగిన కొద్ది రోజుల్లోనే శివాచారి మృతి చెందటం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది.

ముగిసిన విజ్ఞాన్ నిరులోత్సవ్

● క్రీడా, సాంస్కృతిక,కళారంగాల్లో సత్తాచాటిన యువత

గుంటూరు(విద్య),మార్చి 22 (ఆంధ్రజ్యోతి): యువత ఏదైనా పనిని ప్రారంభించే ముందు మీకు నచ్చితేనే చేయాలని, సినీ నటుడు, వ్యాఖ్యాత, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు అన్నారు. పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లావు రత్తయ్య చిత్రంలో ప్రదీప్ మాచిరాజు తదితరులు

కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న విజ్ఞాన్ నిరులోత్సవ్ ముగింపు వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ యువత జీవితంలో ఏం సాధించాలన్నా ధైర్యం, ఆత్మస్థైర్యం ఉండాలి. అవి ఉంటేనే విజయం మీ సొంతమవుతుందన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన కాడెన్స్ ఇన్వెకాస్ డైరెక్టర్ నల్లపనేని మాధురి మాట్లాడుతూ సాంకేతికత నిరంతరం మారిపోతుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఫైటింగ్ స్పిరిట్, ఫ్లెక్సిబుల్ మైండ్‌సెట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ఉండాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడు లెర్నింగ్ ప్రక్రియను ఆపకూడదన్నారు. విద్యార్థులు ఏదైనా పనికి ఎక్కువ సమయాన్ని కేటాయించే బదులు.. అదే పనిని ఇష్టంగా, అభిరుచితో చేయాలన్నారు. విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య ప్రసంగిస్తూ వినూత్న ఆలోచనలకు కాసింత క్రియేటివిటీ, టెక్నాలజీను జోడించి ఉపయోగించుకుంటే జీవితంలో విద్యార్థులు ముందుకు దూసుకెళ్లి పోవచ్చని అన్నారు. ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తాయన్నారు. జాతీయ స్థాయి విజ్ఞాన్ నిరులోత్సవ్‌లో భాగంగా మొత్తం 45 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను, సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో సినిమా హీరోయిన్ దీపిక పిల్లి, ఎస్‌బీఐ మేనేజర్ కే ప్రియాంక, నిరుల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ఏపీ వైద్య, ఆరోగ్య ప్రత్యేక చీఫ్ సెక్రటరి ఎంటీ కృష్ణబాబు

సిబార్ ఆధ్వర్యంలో ముగిసిన జాతీయ దంత వైద్య సదస్సు

పెదకాకాని, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తక్కెళ్ళపాడులోని సిబార్ దంత వైద్య కళాశాల, డిపార్ట్మెంట్ ఆఫ్ ఓరల్ మెడిసిన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని వెన్యు కన్వెన్షన్ సెంటర్ నందు జాతీయ ట్రిపుల్ ఓ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. రెండు రోజుల నుంచి జరుగుతున్న సదస్సు శనివారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వైద, ఆరోగ్య స్పెషల్ చీఫ్ సెక్రటరి మొవ్వ తిరుమల కృష్ణబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ సిబార్ దంత వైద్య కళాశాల జాతీయ సదస్సును ఆంధ్రప్రదేశ్లో నిర్వహిస్తున్నందుకు అభినందనీయమన్నారు. ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓరల్ మెడిసిన్, ఓరల్ పెథాలజీ, సర్జరీకి డిపార్ట్మెంట్లు సంయుక్తంగా నోటి క్యాన్సర్ నివారణలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.



విజయవాడలో జరిగిన జాతీయ దంత వైద్య సదస్సులో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య ప్రత్యేక చీఫ్ సెక్రటరి ఎంటీ కృష్ణబాబు, డాక్టర్ కృష్ణప్రసాద్ తదితరులు

సదస్సులో దేశ నలుమూలల నుంచి 500 మంది ఓరల్ మెడిసిన్, ఓరల్ పెథాలజీ, ఓరల్ సర్జరీ నిపుణులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. వరల్డ్ క్యాన్సర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఓరల్ మెడిసిన్, రేడియాలజీ, ఓరల్ సర్జరీ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు, శాస్త్రవేత్తలు వక్తలుగా పాల్గొని, వారి అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ఓరల్ పెథాలజీ సెక్రటరి డాక్టర్ కే రంగనాథన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రవి కిరణ్, ఇండియన్ అకాడమీ ఆఫ్ ఓరల్ మెడిసిన్, రేడియాలజీ అధ్యక్షులు డాక్టర్ శ్రీకృష్ణ, కార్యదర్శి డాక్టర్ శివప్రసాద్, ట్రెజరర్ డాక్టర్ అవినాష్ తేజస్వి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ సమత, ట్రెజరర్ డాక్టర్ సేతు మంజూషా, సైంటిఫిక్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు నాయక్, సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎల్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను వివరిస్తున్న వైనం



ద్విచక్ర వాహనంపై ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయుడు వెంకయ్య

తెనాలి అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల కోసం ఓ ఉపాధ్యాయుడు వినూత్న ప్రచారం చేపట్టారు. పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు వివరిస్తూ ద్విచక్ర వాహనంపై మైకు పెట్టి వీధి వీధి తిరుగుతున్నారు. రూరల్ మండలం సంగం జాగర్లమూడిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు బట్టు వెంకయ్య చుండూరు మండలం వేటపాలెం స్కూల్‌లో సోషల్ టీచర్‌గా పని చేస్తున్నారు. తన ద్విచక్ర వాహనంపై మైకు ఏర్పాటు చేసి ప్రభుత్వం కల్పిస్తున్న 26 సదుపాయాలను రికార్డు చేసి ప్రతిరోజూ పాఠశాల పూర్తయ్యాక గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రచారం చేస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సౌకర్యాలు, తాజాగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను, తల్లికి వందనంలో ప్రతి విద్యార్థికి సాయం, వంటి పలు అంశాలను ప్రచారంలో వివరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆదరణ పెంచేందుకు కృషి చేస్తున్న ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

కృష్ణానదిలో పడి యువకుడు మృతి

అచ్చంపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఓర్వకల్లు గ్రామానికి చెందిన కోట రా కుమార్(23) కృష్ణానదిలో పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. రాకుమార్ తన స్నేహితులు మరో ఐదుగురితో కలసి సరదాగా నదిలో ఈతకు వెళ్ళారు. రా కుమార్ కృష్ణా నదిలో లోతు ఉన్న వైపు వెళ్ళి ప్రమాద వశాత్తు మునిగి పోయాడు. బంధువులు అచ్చంపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు నిర్ధారించారు.

ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని వృద్ధుడు మృతి

మాచవరం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు వెంబడి ఉన్న చెట్టుకు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఉన్నాయి. గంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బుడ్డ శివ రామయ్య(65) ద్విచక్ర వాహనంపై పిడుగురాళ్ళ వెళ్ళి తిరిగి వస్తున్న సమయంలో కళ్ళు తిరిగి ద్విచక్ర వాహనం రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొనటంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి బంధువులకు సమాచారం అందించారు.

రాకేష్ గాంధీకి 14 రోజుల రిమాండ్

కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

చిలకలూరిపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియా పోస్టింగ్ కేసులో అరెస్టు అయిన చిలకలూరిపేట వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జి దొడ్డా రాకేష్ గాంధీని చిలకలూరిపేట అర్బన్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని శనివారం ప్రశ్నించారు. అతడి వద్ద నుంచి కేసుకు సంబంధించిన పలు వివరాలను సేకరించారు. న్యాయస్థానం అనుమతితో పోలీసులు రాకేష్ గాంధీని శ్రీకాకుళం సబ్ జైలు నుంచి శుక్రవారం రాత్రి ఇక్కడకు తీసుకువచ్చారు. న్యాయస్థానం అనుమతినిచ్చిన గడువు ముగియడంతో రాకేష్ గాంధీని చిలకలూరిపేట న్యాయస్థానంలో శనివారం రాత్రి హాజరు పరిచారు. అనంతరం అతడికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీనితో అతడిని నరసరావుపేట సబ్ జైలుకు పోలీసులు తరలించారు. రాకేష్ గాంధీపై వేరువేరు చోట్ల మొత్తం 16 కేసులు ఉన్నట్లు సమాచారం.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 519.80 అడుగులు ఉంది. ఇది 148.91 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 7033 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7190 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 16,023 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో వాటర్‌గా 3405 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	109, 117, 128
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఉపాధి హామీ కూలీలకు ఫస్ట్ ఎయిడ్ కిట్ల పంపిణీ

దాచేపల్లి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ కూలీలకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను కేసానుపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత నెల్లూరి రామకోటయ్య వ్యక్తిగత నిధులతో అందించారు. శనివారం కేసానుపల్లిలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా పంట సంజీవని గుంతలు తీయటం మొదలుపెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీవో రత్నం, ఏపీడీ మల్లికార్జునరావులు హాజరయ్యారు. కార్యక్రమంలో పూర్ణమ్మ, కోటయ్య, షేక్ జానయ్య, బొల్లా కిట్టారావు, నెల్లూరి రామారావు, శాయన్న, నెల్లూరి హనుమంతరావు, తోట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దేవరంపాడు కొండపై అన్నదానం

పిడుగురాళ్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): దేవరంపాడు నేతి వెంకన్నస్వామి తిరునాళ్లను పురస్కరించుకొని శనివారం పలువురు దాతలు భారీగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం, జానపాడు గ్రామానికి చెందిన యేలూరి ఢిల్లీ భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పిడుగురాళ్లకు చెందిన దియ్యా శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, శ్రీరాం కిషోర్ ఆధ్వర్యంలో పులిహోర, గుగ్గిళ్లు, మజ్జిగను పంపిణీ చేశారు.

సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో నేడు నూతన భవన ప్రారంభోత్సవం

సత్తెనపల్లి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రూ.7కోట్ల నాబార్డు నిధులతో సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో నూతనంగా నిర్మించిన అదనపు భవనాన్ని ఈనెల 23వ తేదీ వైద్య, ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రారంభించనున్నారు. ఈ మేరకు వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు శనివారం విలేకరులకు తెలిపారు.

ఏప్రిల్ 20 వరకు సాగునీటిని విడుదల చేయాలి

ముప్పాళ్ళ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ 20 వరకూ సాగునీటిని నిరంతరాయంగా విడుదల చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి బాలకృష్ణ అన్నారు. శనివారం రైతులతో కలిసి తహసీల్దార్ భవానీశంకర్‌కు వినతిపత్రం అందించారు. జిల్లావ్యాప్తంగా దాల్వా పంటగా రైతులు వరి, మొక్కజొన్నను సాగుచేశారని నీటిని నిలుపుదల చేస్తే వేలాది ఎకరాలలో పంటకు నష్టం వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

సత్తెనపల్లి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్ బైపీసీ ఇంగ్లీషు మీడియం గ్రూపుల్లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్నరాణి శనివారం విలేకరులకు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అనాథలు, బడిబయట పిల్లలు, బడి మానివేసిన పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల్లో పేదవర్గాల బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు కస్తూర్బా బాలికల విద్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

● గురజాలటౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగవరం గ్రామంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో 6వ తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జ్యోతి శనివారం తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఉద్యాన పంటల సాగుకు రాయితీ

సత్తెనపల్లి రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఉద్యానపంటల సాగుకు ప్రభుత్వం రాయితీలు అందిస్తుందని ఆ శాఖ అధికారి డీ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని నందిగామలో శనివారం రైతులకు ఉద్యాన పంటల సాగుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ నగేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

రాజుపాలెం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాజుపాలెంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే కఠినచర్యలు

నకరికల్లు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): బెట్టింగ్‌లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్‌ఐసురేష్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో క్రికెట్‌పోటీలపై ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బెట్టింగ్ యాప్‌లపై, బెట్టింగ్‌లు నిర్వహించే వారిపై ప్రత్యేకనిఘా ఏర్పాటుచేశామన్నారు.

రేషన్‌కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోవాలి

నకరికల్లు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డులో ఉన్న సభ్యులందరూ ఈకేవైసీ చేయించుకోకపోతే నిత్యావసరాలను పొంద లేరని తహసీల్దార్ కే పుల్లారావు సూచించారు. కార్డులో సభ్యులు ఈకేవైసీ చేయించుకోకపోతే రేషన్‌కార్డు రద్దయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నెలాఖరు లోగా ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలన్నారు.

అభివృద్ధే తప్ప అరాచకం ఉండదు

● వైసీపీ నేతలు ఆక్రమించుకున్న భూముల స్వాధీనం
● పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్


టీడీపీ కార్యకర్త సుభాని కుటుంబానికి రూ.3లక్షల నగదు సాయం అందిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 39మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. 39మందికి రూ.35లక్షల 36వేల 587 చెక్కులను అందజేశారు. అనంతరం యరపతినేని మాట్లాడుతూ ఈ ఆరు నెలల్లోనే రూ.2కోట్లకు పైగా చెక్కులను మంజూరుచేశామన్నారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు ఆక్రమించుకున్న భూములను తిరిగి రెవెన్యూశాఖ స్వాధీనం చేసుకుంటుందని, వాటిని పరిశ్రమల ఏర్పాటుకు వ్యాపారులు, యువతకు కేటాయిస్తామన్నారు. పట్టణానికి 190కోట్లు, దాచేపల్లి, గురజాలకు మరో రూ.80కోట్లు మంజూరయ్యాయన్నారు. మేజర్, మైనర్లకు ఇంకా చేపట్టాల్సిన మరమ్మతులను పూర్తిచేస్తామని తెలిపారు. అసెంబ్లీలో గత ఐదేళ్లు వినరాని భాష వినిపించిందని, అలాంటి వారికి చట్టపరంగా తగిన శిక్ష వుండాల్సిందేనని హైకోర్టు జడ్జిలు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారన్నారు. సమావేశంలో పాండురంగ శ్రీను, షేక్ బాబావలి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, తురకా వీరస్వామి, గండికోట వెంకటేశ్వర్లు, కామిశెట్టి రమేష్, ఎల్‌వీఆర్, మల్లెల ఆదినారాయణ, సయ్యద్ అమీర్‌అలి, కొల్లి కృష్ణ, యడ్లపల్లి రామారావు, సుతారు నాగమల్లేశ్వరరావు, చింతల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త ఇంటిని తాకట్టు నుంచి విడిపించిన ఎమ్మెల్యే

గురజాల నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాననే భరోసాను మరోసారి నిరూపించుకున్నారు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు. పట్టణంలోని 13వ వార్డుకు చెందిన షేక్ సుభాని టీడీపీ సీనియర్ కార్యకర్త. రెండు నెలల క్రితం సుభాని గుండెపోటుతో మృతి చెందడంతో ఎమ్మెల్యే యరపతినేని, కుమారుడు నిఖిల్ స్వయంగా వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. సుభాని ఇల్లు తాకట్టులో వుందని తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం రూ.3లక్షల నగదు సాయం అందించి ఇంటిని తాకట్టు నుండి విడిపించారు. సుభాని భార్య పాతిమా యరపతినేనికి కృతజ్ఞతలు తెలిపారు.

జలజీవన్ మిషన్ ద్వారా రూ.75కోట్లు విడుదల

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



రెంటచింతల,మార్చి 22(ఆంధ్రజ్యోతి): జలమే అభివృద్ధికి మూలమని, తాగునీరు బాగుంటే ఆనారోగ్య సమస్యల నుంచి గట్టెక్కవచ్చని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం రెంటచింతలలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధిజలం అందించే లక్ష్యంతో జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రభుత్వం తెచ్చిందన్నారు. వాటర్ గ్రిడ్ పథకం కింద రెంటచింతల మండలానికి రూ.75 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ పథకం విజయపురిసౌత్ నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ నుంచి ప్రారంభమవుతుందని, రెంటచింతల మండలం పాలువాయిగేట్ వద్ద ఎత్తైన ప్రదేశంలో ఓ హెచ్‌బీఆర్ నిర్మిస్తారని తెలిపారు. 2.5 లక్షల లీటర్ల సామర్థ్యంగల ఈ ట్యాంక్‌ను 24గంటలు నీటితో నింపుతూ 11 గ్రామాల ప్రజలకు సాగర్ నీటిని అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అటవీశాఖ నుంచి అనుమతులు వచ్చాయన్నారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తైందన్నారు. రెంటచింతల మండలంలో ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు లేని గ్రామాల్లో ట్యాంక్‌లను నిర్మించాల్సి ఉందన్నారు. ఎన్నికల హామీల్లో ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, స్థానిక నేతలున్నారు.

సేద్యపు నీటి కుంట నిర్మాణంతో ప్రయోజనాలెన్నో..


కంటెపూడిలో సేద్యపు నీటి కుంట నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కోమటినేని శ్రీనివాసరావు

సత్తెనపల్లి రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): సేద్యపు నీటి కుంటల నిర్మాణంతో రైతులకు ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కంటెపూడిలో శనివారం సేదపు నీటికుంటల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఈ సేద్యపు నీటికుంట ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో కట్టావారిపాలెం సర్పంచ్ నువ్వుల రాంబాబు, టీడీపీ నాయకులు మండడి నారాయణరావు, మండడి వెంకట సదాశివరావు పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ మార్చి 22(ఆంధ్రజ్యోతి): మానవాళి మనుగడకు నీటి వనరులను కాపాడుకోవాలని నీరే భవిష్యత్ తరాల జీవనాధారమని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫరూక్ అన్నారు. మండలంలోని మాదల బిసి గురుకుల పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం నీటివినియోగంపై విద్యార్థినులకు హెల్ప్ ఫౌండేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు, బీసీ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మీ పాల్గొన్నారు.

ఉచితంగా ఫారంపాండ్‌ల నిర్మాణం

వర్షపు నీటిని ఒడిసిపట్టి రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు ఉపాదిహామీ పథకం ద్వారా ఉచితంగా ఫారంపాండ్‌లను నిర్మిస్తున్నట్లు ఏపీడీ పి.వెంకట నారాయణ అన్నారు. మండలంలోని తొండపి, రుద్రవరం గ్రామాలలో శనివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రైతుల పొలాల్లో సేద్యపు నీటికోసం ఫారంపాండ్ తవ్వకాలను ప్రారంభించారు. ఏపీఓ ఏడుకొండలు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

మున్సిపల్ చైర్మన్ నరసింహారావు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ నరసింహారావు

మాచర్లటౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): అందరం కలిసికట్టుగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. శనివారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో చైర్మన్ నరసింహారావు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రూ.3.50కోట్ల బడ్జెట్ నిధులు వచ్చాయని, ప్రజల అవసరాలను గుర్తించి వాటిని ఖర్చు చేద్దామన్నారు. ఏప్రిల్, మే నెలల్లో నీటి సమస్య లేకుండా మున్సిపల్ క్వారీని 18 అడుగుల నీటిమట్టానికి పెంచామన్నారు. త్వరలో పట్టణంలో హైవే పనులు ప్రారంభమవుతాయని, ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉందని చెప్పారు. 29వ వార్డు కౌన్సిలర్ షేక్ సుభాని మాట్లాడుతూ అంబేద్కర్ పార్కు చుట్టూ ఆక్రమణలు పెరిగిపోయాయని, రామాటాకీస్ లైన్‌లో ట్రాఫిక్ సమస్యతో అల్లాడిపోతున్నామని, ఆక్రమణలు తొలగించాలని కోరారు. ఒకటో వార్డు గట్ల అరుణకుమారి మాట్లాడుతూ పట్టణంలో గ్రీనరీ అభివృద్ధి చేయాలని కోరారు. స్పందించిన చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ రామాటాకీస్‌లైన్‌లో ఆక్రమణలు తొలగించేందుకు త్వరలోనే చర్యలు చేపడతామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు మాట్లాడుతూ ఇంటి పన్నుల మొండి బకాయిలు ఉండిపోయాయని, పన్నుల వసూళ్లకు కౌన్సిల్ సహకారం అందించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ డీఈ సుభాని, టౌన్ ప్లానింగ్ అధికారి నాగేశ్వరరావు, ఆర్‌ఐ వెంగయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

165 ఫారం పాండ్ల నిర్మాణానికి రూ.33 లక్షలు విడుదల

రెంటచింతల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రైతుల పొలాల్లో పడిన వర్షపు నీరు కిందనున్న వాగులు, వంకల్లో కలవకుండా ఆ నీటిని ఒడిసిపట్టి లోతట్టు ప్రాంతంలో నిల్వ చేసేందుకు ఫారం పాండ్లు ఉపయోగపడతాయని ఎంపీడీవో కె.సరోజనిదేవి అన్నారు.శనివారం గోలి గ్రామంలో ఫారం పాండ్ల తవ్వకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని 11 గ్రామాలకు 165 ఫారం పాండ్లు మంజూరయ్యాయని, వీటి నిర్మాణానికి రూ.33 లక్షలు విడుదలయ్యాయని, నగదు రూపంలో చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామి ఏపీవో జయచంద్ర, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, కార్యదర్శి కోటేశ్వరరావు, టీడీపీ నేతలు కోరె కోటేశ్వరరావు, అంజి తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి దరఖాస్తులకు 25 వరకు గడువు పొడిగింపు

నకరికల్లు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): చంద్రన్న స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకొనేందుకు ఈనెల 25వ తేదీవరకు గడువు పొడిగించినట్టు ఎంపీడీవో కాశయ్య తెలిపారు. బీసీ, ఈబీసీలో ఉన్న ఏడు కార్పొరేషన్‌లు ఈబీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు దరఖాస్తుదారులు 25వ తేదీలోగా నమోదు చేసుకోవచ్చన్నారు. కాపుకుల లబ్ధిదారులకు 60 ఏళ్ల వరకు వయో పరిమితి పొడిగించారు.

ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ల జరుపుకోవాలి

గురజాల డీఎస్పీ జగదీష్


మాట్లాడుతున్న గురజాల డీఎస్పీ జగదీష్

దుర్గి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో మండలంలోని అడిగొప్పులలో నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల జరుపుకోవాలని గురజాల డీఎస్పీ జగదీష్ అన్నారు. శనివారం తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 400మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా చెక్‌పోస్టు ఏర్పాటు చేశామన్నారు. తిరునాళ్ల సందర్భంగా అడిగొప్పుల, ఓబులేశునిపల్లె, ఆత్మకూరు, గజాపురం గ్రామాల ప్రజలు సుమారు 24 కుంకుమ బండ్లు ఏర్పాటుచేయగా, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. జేబుదొంగలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, సీసీ కెమెరాలను పోలీసుసిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో దుర్గి ఎస్‌ఐ సుధీర్ కుమార్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవో సైదమ్మబాయి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఖాశిం షరీఫ్ భార్యకు రూ.2లక్షల చెక్కు పంపిణీ


రూ 2 లక్షల చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఖాశిం షరీఫ్ కుటుంబానికి టీడీపీ అండగా నిలిచిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. పెదకూరపాడుకు చెందిన షేక్ ఖాశిం షరీఫ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు టీడీపీలో క్రియాశీలకంగా ఉండటం, పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో మృతుని భార్య కరీమూన్‌కు గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో శనివారం రూ 2లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి షేక్ ముంతాజ్ కరిముల్లా, మండల టీడీపీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, టీడీపీ నేతలు మక్కెన సాగర్, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ దిలీప్, షేక్ మలాట్ రఫీ, జానీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు చట్టాలపై అవగాహన ఉండాలి

రెంటచింతల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు చట్టాల పట్ల అవగాహన కలిగివుండాలని అప్పుడే చైతన్యవంతులు కావడానికి అవకాశం ఉంటుందని గురజాల అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.అలేఖ్య అన్నారు. శనివారం మిట్టగుడిపాడు కేజీబీవీ పాఠశాల బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్కే జానీబాష, పి.సురేష్, జయంతి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాశయంలో చేపపిల్లలు విడుదల

మాచర్ల రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామియాదవ్ అన్నారు. మండలంలోని అనుపు కృష్ణా జలాశయంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు ఆధ్వర్యాన 10 లక్షల చేపపిల్లలను శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లుచౌదరి, టీపీఏ శ్రీనివాసరావు, ఏడీఏ జగదీష్, మత్స్యశాఖ తనిఖీ అధికారి వెంకటరమణ, లీలావతి, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ బ్రోకర్ అరెస్ట్... 14 రోజులు రిమాండ్

మాచర్లటౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పొలం అమ్మిపెట్టి వచ్చిన నగదును ఆ రైతుకు ఇవ్వకుండా రూ.35లక్షలతో పరారైన రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఎం మల్లేష్‌యాదవ్‌ను మాచర్ల పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణకు చెందిన రైతు బందెల నరసింహారెడ్డి ఫిర్యాదుమేరకు అనంతపురానికి చెందిన రియల్ ఎస్టేట్ బ్రోకర్ మల్లేష్‌యాదవ్‌ను అదుపులోకి తీసుకొని పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం హాజరుపరిచారు. న్యాయమూర్తి ప్రశాంత్ 14 రోజులు రిమాండ్ విధించారు. పట్టణ సీఐ పి.ప్రభాకరరావు, ఎస్ఐ సంధ్యారాణి, మల్లేష్ యాదవ్‌ను గురజాల సబ్‌జైల్‌కు తరలించారు.

పంటలను కాపాడేందుకే పంట సంజీవని

క్రోసూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): బెట్ట కాలంలో పంటలను కాపాడుకొనేందుకే ప్రభుత్వం పంట సంజీవని పథకాన్ని అమలుచేస్తుందని ఎంపీడీవో జీ శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మండలంలోని అందుకూరులో శనివారం స్థానిక టీడీపీ నాయకులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులతో కలసి సేద్యపు నీటికుంటల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. రైతులందరూ తమ భూమిలో కొంతభాగాన్ని నీటి కుంటల నిర్మాణానికి ఉపయోగించుకోవాలన్నారు. వీటి నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు ముందుకు రావాలన్నారు. క్రోసూరు మండలంలో 25 సేద్యపు నీటికుంటలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద ఈ పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, తాళ్ళూరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు చావా మురళీ, దిగుమర్తి వెంకటగిరి, జావా నాగేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధిలో అధికారులు ప్రజాప్రతినిధులతో మమేకమవ్వాలి

పెదకూరపాడు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండల అభివృద్ధిలో అధికారులు ప్రజా ప్రతినిదులతో మమేకమవ్వాలని ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య అన్నారు. పెదకూరపాడులోని మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మీరయ్య మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వైఎస్ ఎంపీపీ షేక్ చాంద్‌బాషా, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్ గుడిపూడి రాజు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

సేద్యపు నీటికుంటలకు భూమిపూజ

అచ్చంపేట, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సేద్యపు నీటి కుంట పనులకు భూమిపూజ చేశారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా లక్ష సేద్యపు నీటి కుంట పనులకు ఎంపీడీవో కోయా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్టు ఏపీవో సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని కస్తల, అచ్చంపేట, చిగురుపాడు, నీలేశ్వరపాలెం, కొత్తపల్లి గ్రామాల్లో నీటి కుంటలకు భూమి పూజచేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇంజనీరు బీ రమణమూర్తి, రాజవర్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బకాయిలు చెల్లింపుపై హర్షం

క్రోసూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తోందని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాంద్రు కాశయ్య అన్నారు. పెండింగ్ బకాయిలైన సీపీఎస్, జీపీఎఫ్ మొదలైనవి రూ.6,200కోట్లు విడుదల చేయటం పట్ల ఉద్యోగులు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు టీడీపీ నాయకులను కలసి బకాయిలు విడుదల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీపీ అనుముల వెంకటరామిరెడ్డి, టీడీపీ నాయకులు దుద్దుల యోహాన్, అనుముల పూర్ణ, ఊరే రోశయ్య, చిలకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కొత్త చినసుబ్బారావు, కమిషనర్ శ్రీధర్ తదితరులు

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలి

● చైర్‌పర్సన్ సుబ్బారావు

పిడుగురాళ్ల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా పనిచేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త చినసుబ్బారావు తెలిపారు. శనివారం పట్టణంలోని గాంధీనగర్, చెరువుకట్టబజారులో పీ-4 సర్వేపై వార్డుసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని సర్వేచేసి ఆర్థికంగా బలోపేతం అయ్యేలా కుటీర పరిశ్రమలకు చేయూత, ఆర్థికంగా వెసులుబాటు కలిగేలా చేయడంతోపాటు ఐటి రంగంలో పనిచేస్తున్న యువతకు ఇంటినుండే పనిచేసేలా అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ పి.శ్రీధర్‌తో పాటు పాండురంగ శ్రీను, తురకా వీరస్వామి, పిల్లి చెన్నారావు, దేవళ్ల రాంబాబు, షేక్ సైదా, సుతారు నాగమల్లేశ్వరరావు, ఐతం మాణిక్యరావు, కిరణ్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

నకిలీ పెయింట్స్ తయారీ లింకు పిడుగురాళ్లే

● విచారిస్తున్న కంపెనీ ప్రతినిధులు ● అజ్ఞాతంలోకి పెయింట్ వ్యాపారులు


పిడుగురాళ్ల సమీపంలో ఓ కంపెనీలో తయారై సరఫరాకు సిద్ధంగా వున్న ఖాళీ డబ్బాలు

పిడుగురాళ్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్లలో ప్రముఖ కంపెనీల పేరుతో తయారైన నకిలీ పెయింట్స్ రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో విక్రయిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదుతో నంద్యాల, బాపట్లలో వెలుగులోకి వచ్చింది. శనివారం ఆంధ్రజ్యోతి సంచికలో వచ్చిన కథనంతో పిడుగురాళ్లలోని కొందరు పెయింటింగ్, ఖాళీ డబ్బాల తయారీ వ్యాపారులు అజ్ఞాతంలోకి వెళ్లారు. ఏషియన్, నెరోలాక్ వంటి ప్రముఖ పెయింట్స్‌ను తలపించేలా పిడుగురాళ్లలో కొందరు ఖాళీ డబ్బాలను తయారుచేస్తున్నారు. పిడుగురాళ్ల నుండి గుంటూరు వెళ్లే మార్గంలోని ఓ కంపెనీలో పెయింట్ డబ్బాలు తయారుచేసి ప్రముఖ కంపెనీల స్టిక్కర్లను అంటించి తరలిస్తుంటారు. కంపెనీ ఆర్డర్లు ఇచ్చిన వాటికన్నా ఎక్కువ డబ్బాలను తయారుచేసి మార్కెట్‌లోకి అదే కంపెనీ బ్రాండ్‌తో విక్రయిస్తుంటారు. కంపెనీ బ్రాండ్‌తో వున్న డబ్బాలలో వివిధ రకాల పెయింట్స్‌ను నింపి కోట్లు గడిస్తున్నారు. గత రెండురోజులుగా కొందరు అధికారులు పిడుగురాళ్లలోని పెయింట్ డబ్బాల తయారీ, పెయింట్స్ కంపెనీలపై నిఘా వేసి ఆరా తీస్తున్నారు. నంద్యాల, బాపట్లలో వెలుగుచూసిన నకిలీ పెయింట్స్ వ్యవహారంలో పిడుగురాళ్లకే లింకు వున్నట్లు తెలుస్తుంది.

వైభవంగా మత్స్యావతార శ్రీవేంకటేశ్వరస్వామి తిరునాళ్ల


దేవరంపాడు స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

రాజుపాలెం మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవరంపాడు కొండపైవున్న మత్స్యావతార శ్రీవేంకటేశ్వరస్వామి 4వ శనివారం తిరునాళ్ళ వైభవంగా జరిగింది. తిరునాళ్ళ సందర్భంగా భక్తులు ఎక్కువ సంఖ్యలో స్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. నాల్గవ శనివారం తిరునాళ్ళను గ్రామస్థులు ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా వారు ప్రభలు ఏర్పాటుచేయటంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పల్నాడు ప్రాంత ప్రజలే కాక ఉమ్మడి గుంటూరు జిల్లా నలుమూలల నుండి భక్తులు స్వామివారి దర్శించుకున్నారు. శనివారం ఒక్కరోజే స్వామివారి హుండీ ఆదాయం రూ.17,12,838 వచ్చినట్లు ఈవో సురేష్ తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం.. పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తదితరులు

సత్తెనపల్లి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మన్నవ శారదాదేవి రచించిన కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పుస్తకాన్ని శనివారం పట్టణంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, కూటమి నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగోతు శౌరయ్య, యేలినేడి రామస్వామి, కనుమూరి బాజిచౌదరి, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వేంకటేశ్వరావు, పూజల వెంకటకోటయ్య, మన్నవ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రతే కేంద్రప్రభుత్వ లక్ష్యం

అసంఘటితరంగ కార్మికుల భద్రతే కేంద్రప్రభుత్వ లక్ష్యమని కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కార్మికశాఖ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలిసి పదిమంది అసంఘటిత రంగ కార్మికులకు గుర్తింపుకార్డులను పంపిణీ చేశారు.



ప్రింటింగ్ యూనిట్ విభాగాన్ని పరిశీలిస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, చిత్రంలో డీజీఎం సూదా రామచంద్రరావు, ఎడిషన్ ఇన్‌చార్జి సూర్యదేవర సాంబశివరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరరావు తదితరులు



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా శనివారం గుంటూరులోని వెంగళాయపాలెం యూనిట్ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. పెద్దసంఖ్యలో పాఠకులు, ఏజంట్లు తరలిరాగా కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిలు చందాదారులు పంపిన వేలాది కూపన్ల నుంచి విజేతలను ఎంపిక చేశారు. విజేతలకు స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలపగా.. వారు అమితానందం చెందారు. మొదటి మూడు బహుమతులతో పాటు 125 మందికి కన్సోలేషన్ బహుమతులకు డ్రా తీశారు. యూనిట్ మొదటి బహుమతిగా మోటార్ బైక్, రెండో బహుమతిగా 185 లీటర్ల రిఫ్రిజిరేటర్, మూడో బహుమతిగా 32 అంగుళాల కలర్ టీవీని పాఠకులు దక్కించుకున్నారు.

-గుంటూరు - ఆంధ్రజ్యోతి



కన్సోలేషన్ విజేతల లక్కీడ్రా తీస్తున్న ప్రముఖ హోమియో వైద్యుడు ఓవీ రమణ



కన్సోలేషన్ విజేతల లక్కీడ్రా తీస్తున్న ఆంధ్రజ్యోతి ఉద్యోగులు

కన్సోలేషన్ బహుమతుల వివరాలు

క్రస	విజేత పేరు	ఊరిపేరు	మండలం
1	మారెళ్ళ హృషిత	విద్యానగర్	గుంటూరు
2	పడమట బాలాజీ	కోనేటిపురం	భట్టిప్రోలు
3	కాలంగి కిన్నరేశ్వర గుప్తా	కన్నావారితోట	గుంటూరు
4	కోగంటి యుగంధర్ సాయి	క్రాప	కొల్లూరు
5	తడికమల్లి శ్రీనివాసరావు	రేపల్లె	రేపల్లె
6	ఆకురాతి లీలా వెంకటకృష్ణ	ఫిరంగిపురం	ఫిరంగిపురం
7	షేక్ జానీ బాషా	బొల్లాపల్లి	బొల్లాపల్లి
8	పూట్ల ఆంజనేయులు	మంగళగిరి	మంగళగిరి
9	శ్రీ రామినేని రాజేష్	బుచ్చయ్యపాలెం	పెదకూరపాడు
10	యామసాని కాశయ్య	నెహ్రూనగర్,	మాచర్ల
11	బి. వంశీ	కర్లపూడి	అమరావతి
12	తుమ్మల కోటేశ్వరరావు	నారాకోడూరు	చేబ్రోలు
13	మన్నే శివ నారాయణ	రెంటచింతల	రెంటచింతల
14	మాచవరపు శ్రీనివాసరావు	పి.టి.పర్రు	పొన్నూరు
15	మేడూరు యోగానంద శేఖర్	అమృతలూరు	అమృతలూరు
16	ఉదయగిరి సిరి	శావల్యాపురం	శావల్యాపురం
17	పులుకూరి లక్ష్మీనారాయణ	ఎ. ముప్పాళ్ళ	ఈపూరు
18	కళ్ళం రామాంజిరెడ్డి	శిరిగిరిపాడు	వెల్దుర్తి
19	అనంత నరశింహారావు	వెంకటకృష్ణాపురం	పెదకాకాని
20	మేడసాని రమేష్ బాబు	చంద్రమౌళినగర్	గుంటూరు
21	సూరపనేని పడిగేశ్వరరావు	మాచర్ల	మాచర్ల
22	వి. లవకిషోర్	ముత్యాలరెడ్డినగర్	గుంటూరు
23	టి.పద్మ	పెదగొట్టిపాడు	ప్రత్తిపాడు
24	డి. హన్విక్	రామిరెడ్డినగర్	గుంటూరు
25	టి. శ్రీహరి	జొన్నలగడ్డ	నర్సరావుపేట
26	కె. చినసింగయ్య	నగరాలు	గుంటూరు
27	ఉప్పలపాటి శివరంజిని	పెదకూరపాడు	పెదకూరపాడు
28	పుసులూరి సతీష్	శాఖమూరు	తుళ్ళూరు
29	ఇన్నగంటి సింగారావు	అప్పికట్ల	బాపట్ల
30	గడ్డె నరశింహారావు	జె.కె.సి. రోడ్డు	గుంటూరు
31	సాగి కోటయ్య శాస్త్రి	పరగటిచర్ల	రొంపిచర్ల
32	గోగినేని సుమంత్	నిడుబ్రోలు	పొన్నూరు
33	రావిపూడి నాగేశ్వరరావు	కుంచనపల్లి	తాడేపల్లి
34	యస్. కె. గౌస్య	అమరావతి	అమరావతి
35	బి. శివాడి లక్ష్మి	కె.వి.పి. కాలని	గుంటూరు
36	సి.హెచ్. శివకృష్ణ	అరండల్‌పేట	గుంటూరు
37	సజ్జల రవీంద్ర	చావలి	వేమూరు
38	కేశం బాలకోటేశ్వరరావు	నల్లపాడు	గుంటూరు
39	పి. హర్షద్ ఖాన్	పిడుగురాళ్ళ	పిడుగురాళ్ళ
40	పిన్నమనేని చౌడేశ్వరరావు	తక్కెళ్ళపాడు	పెదకాకాని
41	గోళ్ళ అలేఖ్య	నడికూడి	దాచేపల్లి
42	అరవపల్లి సురేష్ బాబు	నల్లచెరువు	గుంటూరు
43	కంతేటి బ్రహ్మయ్య	తుళ్లూరు	తుళ్లూరు
44	వల్లగట్ల సామ్రాజ్యం	పెదచెరువు	నర్సరావుపేట
45	గింజుపల్లి సాంబశివరావు	ప్రత్తిపాడు	ప్రత్తిపాడు
46	యలవర్తి శ్రీనివాసరావు	వినుకొండ	వినుకొండ
47	బొమ్మిశెట్టి జయసూర్య	నంబూరు	పెదకాకాని
48	పూల వెంకటేశ్వర్లు	శ్రీనివాసనగర్	నర్సరావుపేట
49	స్వర్గం వెంకటేశ్వర్లు	తాడికొండ	తాడికొండ
50	పుల్లగూర తిలక్	కొల్లిపర	కొల్లిపర
51	కాట్రగడ్డ నాగేంద్ర ప్రసాద్	తెనాలి	తెనాలి
52	షేక్ తాజఅహ్మద్	అచ్చంపేట	అచ్చంపేట
53	నంబూరు శ్రీనివాసరావు	పెదపరిమి	తుళ్లూరు
54	కానుగంటి జానయ్య	అనుపాలెం	రాజుపాలెం
55	సయ్యద్ జిలాని	పాతగుంటూరు	గుంటూరు
56	మండవ మురళీకృష్ణ	సుబ్బయ్యతోట	చిలకలూరిపేట
57	కుర్రా ధీరజ్	బాపట్ల	బాపట్ల
58	తాతా ఉమామహేశ్వరరావు	పొన్నూరు	పొన్నూరు
59	దేవరపల్లి రాజశేఖర్	పేరేచర్ల	మేడికొండూరు
60	కె. రాజశేఖర్	నిడమర్రు	మంగళగిరి
61	యస్. విజయప్రకాశ్	చెరుకుపల్లి	చెరుకుపల్లి
62	మన్నెం వెంకటనాగబాబు	రేపల్లె	రేపల్లె
63	కోటిపల్లి శ్రీనివాస్	ఐతానగర్	తెనాలి
64	బి. అరుణ్‌కుమార్	పొన్నూరు	పొన్నూరు
65	గుండిమెడ శ్రీ మేరీ సౌమ్య	చిలువూరు	దుగ్గిరాల
66	కోట అరుణ్‌బాబు	కొరిటిపాడు	గుంటూరు
67	ఆరేటి అనురధ్	శావల్యాపురం	శావల్యాపురం
68	పరచూరి రవీంద్రబాబు	ఏ.టి. అగ్రహారం	గుంటూరు
69	వీరపల్లి నరసమ్మ	కుంకలగుంట	నకరికల్లు
70	పూజల ఏడుకొండలు	88 తాళ్ళూరు	క్రోసూరు
71	కొత్తా చెంచయ్య	ముత్తంశెట్టిపాలెం	తెనాలి
72	దామినేని శ్రీనివాసరావు శిరీషా	నాదెండ్ల	నాదెండ్ల
73	దార్ల నాగమురళి	విజయపురికాలని	గుంటూరు
74	నీలం లక్ష్మి స్వాతి	పాత గుంటూరు	గుంటూరు
75	బలుసుపాటి వెంకటసుబ్బయ్య	భీమవరం	సత్తెనపల్లి
76	యస్.కె.అబ్దుల్ జిలాని	బ్రాడీపేట	గుంటూరు
77	షేక్. మహ్మద్ రఫీ	క్రోసూరు	క్రోసూరు
78	మాచర్ల ఈశ్వరమ్మ	మాచర్ల	మాచర్ల
79	పందిరి నాగరాజు	కృష్ణనగర్	గుంటూరు
80	గోరంట్ల వీరాంజనేయులు	లక్ష్మీనగర్	గుంటూరు
81	దోరెడ్ల పూర్ణచంద్రరావు	సత్తెనపల్లి	సత్తెనపల్లి
82	షేక్. షర్మిల	ఉప్పలపాడు	పెదకాకాని
83	యర్రం వెంకట్రావు	దొండపాడు	నర్సరావుపేట
84	గజని రామకృష్ణకృష్ణసాయి	రైలుపేట	బాపట్ల
85	పోసా రామలక్ష్మి తిరపతమ్మ	వినుకొండ	వినుకొండ
86	కాకర్ల వీరరాఘవరావు	అంగలకుదురు	తెనాలి
87	ఎ. శ్రీనివాసరావు	మారుతీనగర్	గుంటూరు
88	మేడేపల్లి మనోజ్‌కుమార్	వసంతరాయపురం	గుంటూరు
89	శానం సుధాకర్	యస్.సి. కాలని	నల్లపాడు
90	ఆలపాటి అంకారావు	గూడవల్లి	చెరుకుపల్లి
91	వి. వరలక్ష్మణరావు	కారంపూడి	కారంపూడి
92	ముప్పా సాంబశివరావు	అనంతవరప్పాడు	వట్టిచెరుకూరు
93	పల్లపోతు వాగ్దేవి	నెహ్రూనగర్	గుంటూరు
94	నవాల కోటేశ్వరరావు	అప్పాపురం	కాకుమాను
95	చిన్నం రవళి	సత్తెనపల్లి	సత్తెనపలి
96	అత్తలూరి లక్ష్మీనరసమ్మ	గుజ్జనగుండ్ల	గుంటూరు
97	పఠాన్ మక్బుల్ ఆలీఖాన్	పొన్నెకల్లు	తాడికొండ
98	గుండె ఉషారాణి	మంగళగిరి	మంగళగిరి
99	శానంపూడి హరిబాబు	ప్రకాష్‌నగర్	నర్సరావుపేట
100	కె. ఉమామహేశ్వరాచారి	పిడుగురాళ్ళ	పిడుగురాళ్ళ
101	కౌతవరపు శ్రీనివాసరావు	బాలాజీనగర్	మంగళగిరి
102	రామిశెట్టి లక్ష్మీ చంద్రశేఖర్	చిలకలూరిపేట	చిలకలూరిపేట
103	సొంగ ఏసుదాసు	కర్లపాలెం	కర్లపాలెం
104	షేక్. సైదా	పమిడిపాడు	నర్సరావుపేట
105	మద్దిబోయిన కుమారస్వామి	పాతగుంటూరు	గుంటూరు
106	శ్రీ ఆదిలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్	వినుకొండ	వినుకొండ
107	గోకరాజు సీతారామరాజు	ఖాజీపాలెం	పిట్టలవానిపాలెం
108	షేక్ అబ్దుల్లా	దాచేపల్లి	దాచేపల్లి
109	డి. సుజాత	గణపవరం	నాదెండ్ల
110	నాగుబంది రమేష్	గురజాల	గురజాల
111	లక్కు వెంకటేశ్వర రెడ్డి	కుంకలకుంట	నకరికల్లు
112	తండా సౌమ్య	కారంపూడి	కారంపూడి
113	గంగా నర్మద	ధరణికోట	అమరావతి
114	బి. నాగేశ్వరరావు	సంగడిగుంట	గుంటూరు
115	పెండ్యాల జగన్‌మోహనరావు	పాలపర్రు	పెదనందిపాడు
116	బండారుపల్లి జగన్‌మోహనరావు	సాతులూరు	నాదెండ్ల
117	కొమరశెట్టి వెంకటేశ్వర్లు	నారాయణపురం	దాచేపల్లి
118	వీరమాచనేని వెంకటేశ్వరరావు	సంగంజాగర్లమూడి	తెనాలి
119	ఏ.వి. కృష్ణారావు	మంత్రిపాలెం	నగరం
120	సీదా యస్విని	నాజర్‌పేట	తెనాలి
121	మానస బండ్లమూడి	రెడ్డిపాలెం	గుంటూరు
122	షేక్ గాలీబ్‌సాహెబ్	కొప్పురావూరు	పెదకాకాని
123	అద్దేపల్లి పోతురాజు	ఖాజీపాలెం	పిట్టలవానిపాలెం
124	పరిశపోగు అనిత	బడేపురం	తాడికొండ
125	గారపాటి ప్రసాద్	నవులూరు	మంగళగిరి

పేదల ఆరాధ్య దైవం ఎన్‌టీఆర్

విగ్రహాల ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యేలు

అమరావతి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) ఉమ్మడి రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కృషి చేసిన మహానుభావుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నెమలికల్లు గ్రామంలో జరిగిన ఎన్‌టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాష్యం ప్రవీణ్‌తోపాటు గన్నవరం, గుడివాడ, చీరాల ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, మద్దులూరి మాలకొండయ్య, టీటీడీ బోర్డు సభ్యులు ఎన్ నర్సిరెడ్డి, టీడీపీ తెలంగాణ మాజీ అధ్యక్షులు బీ నరసింహులు ముఖ్యఅతిథులుగా పాల్గొని యాదవ యూత్, టీడీపీ గ్రామ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు ఎన్‌టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించారు. నాయకులకు గ్రామస్తులు, మహిళలు ఘన స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. విగ్రహాలతో పాటు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముఖద్వారం, రూ.6 లక్షలతో నిర్మించిన దుకాణ సముదాయం, రూ.లక్షతో నిర్మించిన బస్ షెల్టర్, రూ.4 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రెయిన్స్ రూ. 2కోట్లతో నిర్మించిన నెమలి కల్లు-మండెపూడి బీటీ రోడ్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ ఆదర్శంగా రాజకీయాల్లోకి వచ్చానని అదే స్ఫూర్తితో పేదల సంక్షేమానికి ప్రజాసమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ అంటే ఎన్‌టీఆర్ గుర్తుకు రావాలని గడ్డం గ్యాంగ్ కాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అక్రమాలు నేడు ఒక్కొక్కరిని జైలు పాలు చేస్తున్నాయని, త్వరలో కొడాలి నాని కూడా జైలుకు వెళ్లడం తప్పదన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కిలో బియ్యం రెండు రూపాయలు, మహిళలకు ఆస్తిలో సమాన వాటా అమలు చేసిన మహానుభావుడు ఎన్‌టీఆర్ అన్నారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామంలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు ఎన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి, ఎందరికో రాజకీయ జన్మను ఇచ్చిన కారణ జన్ముడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. అనంతరం అతిథులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ మాజీ అధ్యక్షుడు బీ నరసింహులు, బీసీ కార్పోరేషన్ డైరక్టర్ గంగాధర్, టీడీపీ ఐదు మండలాల అధ్యక్షులు, ఎంపీపీ ఎం హనుమంతరావు, కే వసంతరావుతో పాటు స్థానిక నాయకులు యడ్లపల్లి రాము, బుచ్చిరెడ్డి, పరంధామయ్య ఎంపీడీవో శివపార్వతి, డీఈ వాణీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, మద్దులూరి మాలకొండయ్య తదితరులు

నృసింహుని దర్శించుకున్న మోహనకృష్ణ



దిగువ సన్నిధిలో పూజలు చేస్తున్న నందమూరి మోహనకృష్ణ

మంగళగిరి సిటీ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తనయుడు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నందమూరి మోహనకృష్ణ శనివారం మంగళాద్రి క్షేత్రాన్ని దర్శించారు. దిగువ సన్నిధిలోని తూర్పు రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ లక్ష్మీనృసింహస్వామి, శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనరు, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి నృసింహుని చిత్రపటంతో కూడిన జ్ఞాపికను మోహనకృష్ణకు బహూకరించారు.

మంగళగిరిలో.. అభివృద్ధి పరుగులు

రూ.2 వేల కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు

స్వచ్ఛ మంగళగిరే లక్ష్యంగా లోకేశ్ అడుగులు



ఎంటీఎంసీ ప్రధాన కార్యాలయం



(ఆంధ్రజ్యోతి, మంగళగిరి)

మంగళగిరికి మంచి రోజులొచ్చాయ్! వచ్చే ఏడాదిలోగా ఆదర్శ నియోజకవర్గంగా.. స్వచ్ఛ మంగళగిరిగా ఆవిర్భవించబోతుంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను మంత్రి నారా లోకేశ్ పట్టుదలతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఏడాదిన్నరలోగా మంగళగిరి నియోజకవర్గంలో రమారమి రూ.2 వేల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను జరిపించేలా కార్యాచరణను మొదలుపెట్టారు. దేశం మొత్తం చూసేలా మంగళగిరి అభివృద్ధిపై తన మార్కు ఉంటుందని గతంలో చెప్పినట్లు లోకేశ్ చేసి చూపించబోతున్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలో సుమారు రూ 1726 కోట్లకు పైగా పలు అభివృద్ధి కార్యక్రమాలను రెండు మాసాల్లోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మంగళాద్రి లక్ష్మీనృసింహస్వామి దేవస్థానాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేసేందుకురూ.150 కోట్ల ప్రతిపాదనలతో మాస్టర్‌ప్లాన్‌ను రూపొందిస్తున్నారు. వీటికన్నా ముందు చినకాకాని వద్ద రూ.53 కోటతో వంద పడకల ప్రభుత్వాస్పత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇచ్చిన మాట కోసం లోకేశ్ మంగళగిరికి నిధుల వరదను పారిస్తున్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలో వివిధ ప్రాజెక్టుల అమలు కోసం సుమారు రూ.1726 కోట్లను ఖర్చు చేసేలా కార్యక్రమాన్ని వచ్చే మే నెల నుంచే చేపడుతున్నారు. ఈ భారీ ప్రాజెక్టుల అమలుకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇటీవలే మంత్రి లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో పురపాలకశాఖమంత్రి నారాయణ, ఇతర మున్సిపల్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ పనును వచ్చే మే నెలకల్లా ప్రారంభించి 18 మాసాల్లోగా పూర్తి చేయాలని లక్ష్యం నిర్ణయించారు.

ప్రతిష్టాత్మకంగా యూజీడి పనులు

మంగళగిరి అంతటా రూ.983 కోట్లతో భూగర్భ డ్రెయినేజి వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులను వచ్చే మేలో ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని లోకేశ్ స్పష్టం చేశారు. వెంటనే టెండర్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఎంటీఎంసి పరిధిలో మొత్తం 540 కిలోమీటర్ల మేర ఈ పనులను చేపడతారు. రాజధాని పరిధిలోని గ్రామాలను ప్రస్తుత యూజీడీ పనుల నుంచి మినహాయిస్తారు. పదేపదే రోడ్లను తవ్వాల్సిన అవసరం లేకుండా ఒకేమారు అన్నీ భూగర్భయుత పనులన్నింటిని జరిపించేయాలని లోకేశ్ అధికారులకు స్పష్టం చేశారు. దీనివల్ల ఖర్చు తగ్గడంతో పాటు ప్రజలకు చికాకు కూడా తప్పుతుందన్నారు. యూజీడీ పనులకు తోడు భూగర్భంలోనే తాగునీటి పైప్‌లైన్లు, గ్యాస్‌లైన్లు, విద్యుత్‌లైన్లు వేసేలా చర్యలు చేపడుతున్నట్టు లోకేశ్ తెలిపారు. మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాలతో పాటు విలీన గ్రామాలలో కూడా ఆయా పనులను ఏకకాలంలో చేపడతారు. యూజీడీ పనులు పూర్తయిన వెంటనే రోడ్లను పునర్నిర్మించేందుకు రూ.192 కోట్లతో యాక్షన్‌ప్లాన్‌ను సిద్ధం చేశారు. ఆయా అభివృద్ధి పనులకు హామ్(హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో యాభై శాతం, ఏపీ సీఆర్‌డీఏ నుంచి 25 శాతం, యూఎల్‌బీ నిధుల నుంచి 25 శాతం నిధులను సమీకరించనున్నారు.

రూ.414 కోట్లతో తాగునీటి పథకం

2040 నాటికి ఎంటీఎంసీ పరిధిలోని జనాభా సుమారు 4,33,000గా అంచనా వేస్తూ వారి తాగునీటి అవసరాల నిమిత్తం తాగునీటి పంపిణీ వ్యవస్థ ఏర్పాటుకు లోకేశ్ పథకరచన చేశారు. దీని ప్రకారం ప్రస్తుతం మంగళగిరిలోని 10 ఎంఎల్‌డీ తాగునీటి ప్లాంటుకు తోడు అదనంగా మరో 78 ఎంఎల్‌డీ ప్లాంటును సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం రూ.414.93 కోట్లు ఖర్చు కాగలవని అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.252 కోట్లు, అమృత్ పథకం కింద రూ.51 కోట్లు పొందేలా పురపాలకశాఖ రూటుమ్యాప్‌ను సిద్ధం చేసింది. విలీన గ్రామాలకు సంబంధించి చేపట్టే తాగునీటి పథకం పనులకురూ.111 కోట్లు ఖర్చు కానున్నాయి. తాడేపల్లి పీడబ్ల్యూడి వర్కుషాపు వద్ద జీఎల్‌ఎస్‌ఆర్(గ్రౌండు లెవల్ సర్వీస్ రిజర్వాయర్), మంగళగిరి గండాలయపేట వద్ద మరో జీఎల్ఎస్‌ఆర్‌ను నిర్మిస్తారు. ఇవిగాక ఎంటీఎంసి పరిధిలో మొత్తం 22 ఈఎల్‌ఎస్‌ఆర్ (ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్)లను నిర్మిస్తారు. 436 కిలోమీటర్ల మేర తాగునీటి పైప్‌లైన్లను కొత్తగా ఏర్పాటు చేయనున్నారు.

రూ.137 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు

నగరంలో వరద నీటి మళ్లింపు కోసం రూ.137 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లను మూడు అడుగుల లోతులో నిర్మించనున్నారు. మంగళగిరి, బ్రహ్మానందపురం, ఎర్రబాలెం, తాడేపల్లి, సీతానగరం కొండలనుంచి వచ్చే వరద జలాలను సురక్షితంగా తరలించేలా డ్రెయిన్లను ముందుచూపుతో 72 కిలోమీటర్ల పొడవున ఏర్పాటు చేయనున్నారు.

కేంద్రీయ విద్యాలయ కాంట్రాక్ట్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

నాదెండ్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇర్లపాడు కేంద్రీయ విద్యాలయంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల ఎంపిక కోసం శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పల్నాడు జిల్లా డీఆర్‌వో మురళీతో పాటు ప్రిన్సిపల్ మీరజ్ కుమార్ శ్రీ వత్సవ, నల్గొండ, సత్తెనపల్లి ప్రిన్సిపల్స్ డీ శ్రీనివాసులు, జగదీష్‌కుమార్ గుప్తా ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. ప్రైమరీలో నాలుగు పోస్టులు, ఉన్నత పాఠశాలలో గణితం, సైన్స్, ఇంగ్లిషు, సంస్కృతం, స్పెషల్ ఎడ్యుకేటర్‌తో పాటు కంప్యూటర్, హిందీ తదితర ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ జరిపారు. ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించారు. ఎంపికైన వారు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్న తరగతులకు హాజరుకావాలని సూచించారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో వినుకొండ వాసి ప్రతిభ



వినుకొండ టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని క్రిస్టియన్‌పాలెంకు చెందిన జి.పవన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించారు. పవన్ ధనలక్ష్మి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఎంపీఈడీ 2వ సంవత్సరం చదువుతున్నాడు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు చౌడవరంలోని ఆర్‌వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించాడు. టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించి ప్రతిభ చూపిన జి.పవన్‌ను పలువురు అభినందించారు.

కళాకారులను ఆదుకోవాలి

● తహసీల్దార్‌కు విజ్ఞప్తి

బొల్లాపల్లి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : బొల్లాపల్లి గుమ్మడి కళాపీఠం ఆధ్వర్యంలో శనివారం కళాకారుల సమస్యలపై తహసీల్దార్‌కు గుమ్మడి కళాపీఠం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను కాపాడుకోవటానికి, కళాకారులను ఆదుకోవటానికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని ప్రతి మండలంలో కళాకారులకు కాలనీ ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక విభాగం నిధులను కళాకారులకే కేటాయించాలని, కళా ప్రదర్శనకు అవకాశాలు కల్పించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచారన్నారు. ఐదు మండలాల్లో త్వరలో గుమ్మడి కళాపీఠం ఆధ్వర్యంలో సమర శంఖాన్ని పూరిస్తామన్నారు.

మొండి బకాయిలు చెల్లించాలి

● జడ్పీ సీఈవో కృష్ణ

వినుకొండటౌన్ మార్చి 22 (ఆంధ్రజ్యోతి): వినుకొండలోని మండల కార్యాలయం సమీపంలోని జడ్పీ కాంప్లెక్స్‌లో మొండి బకాయిలు వెంటనే చెల్లించాలని జడ్పీ సీఈవో సీహెచ్ కృష్ణ తెలిపారు. కొంతకాలంగా కాంప్లెక్స్‌లో అద్దెకు ఉంటూ అద్దె చెల్లించని బకాయిలను వెంటనే చెల్లించాలంటూ సీఈవో కృష్ణ శనివారం కాంప్లెక్స్‌ను సందర్శించి షాపు యజమానులను ఆదేశించారు. 10 షాపులకు గాను మొత్తం రూ.3,81,000 బకాయిలు చెల్లించాల్సి ఉండగా, అద్దెదారుల నుంచి రూ.లక్షా 35వేలు వసూలు చేశారని తెలిపారు. మూడో నెంబర్ షాపు యజమాని ఇప్పటి వరకూ రూ.లక్షా70వేలు చెల్లిం చాల్సి ఉందని, త్వరలో బకాయిలను వసూలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పశు పోషకులకు అవగాహన సదస్సు

రొంపిచర్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో పశు పోషకులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది. రైతు సేవాకేంద్రంలో జరిగిన సమావేశంలో వైద్యాధికారి సాయి మహేష్‌రెడ్డి మాట్లాడారు. జాతీయ పశు సంవర్ధక మిషన్, పాలు పెంచే సాంకేతిక పద్ధతుల గురించి వివరించారు. శాస్త్రీయ నిర్వహణ పద్ధతులు, సమతుల్య ఆహారం ద్వారా ఉత్పత్తిని పెంచుకొని ఆదాయాన్ని మెరుగు పరుచుకోవాలని తెలిపారు. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

బెట్టింగ్ యాప్స్‌పై ఫిర్యాదు

చిలకలూరిపేట, మార్చి 22(ఆంధ్రజ్యోతి): బెట్టింగ్ యాప్స్ నిర్వహకులు, అటువంటి యాప్‌లను ప్రోత్సహిస్తూ ప్రచారం చేస్తున్న నటీనటులపై కఠిన చర్యలు గైకొని, సాధారణ ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ చిలకలూరిపేట అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పి రమేష్‌కు తెలుగు యువత నాయకుడు షేక్ అబ్దుల్ ఖదీర్, ఏఐవైఎఫ్ నాయకులు సుభాని శనివారం ఫిర్యాదు చేశారు. తాజాగా ప్రారంభమైన ఐపీఎల్‌లో కోట్ల రూపాయల మొత్తాన్ని దండుకోవడానికి యాప్‌ల నిర్వహకులు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. పలువురు ఈ యాప్‌లకు బానిసలై అప్పులు చేసి, వాటిని తీర్చడానికి తమ కిడ్నీలను కూడా అమ్ముకుంటున్న సంఘటనలు ఉన్నాయని వారు వివరించారు.

న్యాయవాది పంగులూరి మృతి

నరసరావుపేట లీగల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది పంగులూరి ఆంజనేయులు చౌదరి (75)శనివారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. పంగులూరి నరసరావుపేట సబ్ కోర్టు, అదనపు జిల్లా న్యాయస్థానాల ఏపీపీగా సేవలందించారు. రెండు పర్యాయాలు నరసరావుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. టీడీపీలో క్రియాశీలక పాత్ర నిర్వహించారు. ఆయన పార్థివదేహానికి నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పట్టణానికి చెందిన వైద్యులు బొల్లు సాయిరాం, కొండపల్లి వెంకటేశ్వర్లు, న్యాయవాద సంఘ అధ్యక్షుడు మేదరమెట్ల నాగేశ్వరరావు, న్యాయవాదులు పీఎల్ఎన్ శాస్త్రి, జీవీ సుబ్బారావు, మద్ది సుభాషిని, బీ పిచ్చేశ్వరరావు, ఎం ప్రతాప్ రెడ్డి, జీ రవీంద్ర, కే విజయ్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు.

సేద్యపు నీటికుంటల ఏర్పాటుతో భూగర్భ జలాలు వృద్ధి

● కలెక్టర్ పి.అరుణ్‌బాబు

నరసరావుపేట రూరల్ మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రైతులు తమ పంట పొలాల్లో సేద్యపు నీటి కుంటలు ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న బోర్లలో నీటిశాతం వృద్ధి చెందుతుందని కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. జలదినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నరసరావుపేట మండలంలో చాలా గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న సేద్యపు నీటికుంటను పి.అరుణ్‌బాబు, నరసరావుపేట ఎమ్మెల్యే, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఆదివారం ప్రారంభించారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ పంట పొలాల్లో సేద్యపు నీటికుంటలు ఏర్పాటు చేయటం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి నిల్వ ఉంచుకోవడం ద్వారా రైతులకు ఆరుతడి పంటలకు అవసరమైన నీటిని సేద్యపు నీటికుంట ద్వారా నీటిని. వినియోగించుకోవచ్చు అన్నారు. సేద్యపు నీటి కుంటలు ఏర్పాటు చేసిన ప్రాంతం చుట్టుపక్కల ఉన్న బోర్లలో నీటి శాతం వృద్ధి చెందుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న



విప్పర్లపల్లిలో సేద్యపు నీటి కుంట వద్ద కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే అరవిందబాబు

పల్నాడు జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెద్దరెడ్డిపాలెంలో ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని పెదరెడ్డిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న సేద్యపు నీటి కుంటను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరూ వర్షపు నీటిని వృథా చేయకుండా తమ పంట పొలాల్లో సేద్యపు నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

రొంపిచర్లలో ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

రొంపిచర్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విప్పర్లపల్లిలో సేద్యపు నీటి కుంటను కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే అరవిందబాబు శనివారం ప్రారంభించారు. సుమారు రూ.46వేల నగదుతో కూలీల ద్వారా ఈ కుంటను ఏర్పాటు చేశారు. సేద్యపు నీటికుంటల వల్ల రైతులు పంటలను కాపాడుకోవచ్చని కలెక్టర్, ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, డ్వామా పీడీ సిద్దలింగమూర్తి, తహసీల్దార్ బండి నిర్మల, ఏపీవో ప్రసాదు, ఉపాధి హామి సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

44 మందికి సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని 44 మందికి రూ.16.85 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆయన నివాసంలో పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడే పేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యసేవలు పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి మొత్తాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సాదాశివరావు, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు పాల్గొన్నారు.

నీటి వనరులతో సాగు లాభదాయకం



వినుకొండ : భూమిపూజలో పాల్గొన్న ఏపీడీ బూసిరెడ్డి

వినుకొండ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రైతులు సేద్యపునీటి కుంటలు నిర్మించుకోవడం ద్వారా నీటి నిల్వలు పెరిగి పంటసాగుకు తోడ్పాటుగా ఉంటాయని ఏపీడీ బూసిరెడ్డి అన్నారు. మండలంలోని శివాపురంలో సేద్యపు నీటికుంట నిర్మాణానికి శనివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూసిరెడ్డి పాల్గొని భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో రామాంజిరెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్థులు, కూలీలు పాల్గొన్నారు.

● **శావల్యాపురం (ఆంధ్రజ్యోతి):** శావల్యాపురంలోని రైతుల పొలాల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న సేద్యపు నీటికుంటను ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య శనివారం ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 15గ్రామ పంచాయతీల్లో 160 కుంటలను నిర్మించాలని ప్రభు త్వం లక్ష్యంగా నిర్దేశించగా 118 కుంటలకు అను మతులు మంజూరయ్యాయని, వాటిలో 47కుంట లకు గౌండింగ్ పూర్తి చేశామన్నారు. జూన్ నెలాఖరుకు 160 కుంట నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. కార్యక్రమంలో ఏపీవో కటారపు రామారావు, పంచాయ తీ కార్యదర్శి యాకోబు, ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● **నూజెండ్ల, (ఆంధ్రజ్యోతి) :** సేద్యపు నీటి కుంటల నిర్మాణం ద్వారా రైతులు తమ భూము ల్లో మూడు పంటలు పండించుకొనేందుకు ఉపయోగకరంగా ఉంటాయని ఎంపీడీవో పీ ఉమా దేవి అన్నారు. నూజెండ్లలో సేద్యపు నీటికుంటల నిర్మాణాన్ని శనివారం పరిశీలించారు. మండలంలోని పెద్దవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం ఘంటా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నీటి విలువను తెలియ జేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ జెడ్డా సుబ్బులు రామయ్య, ఏపీవో అంజనేయ రాజు, టీడీపీ నాయకులు లగడపాటి సూరిబాబు, టెక్నికల్ అసిస్టెంట్‌లు భాస్కర్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట ఎక్సైజ్ సీఐకు మెమో జారీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చిలకలూరిపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేటలో బార్ షాపులు, వైన్ షాప్‌ల వారు సిండికేట్ అయి నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్టు ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తపై వివరణ ఇవ్వవలసిందిగా చిలకలూరిపేట ఎక్సైజ్ సీఐ కె.వినయ్‌కుమార్‌కు నరసరావుపేట ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే మణికంఠ శుక్రవారం మెమో జారీ చేశారు. బార్ షాపుల వారికి లబ్ది చేకూర్చే విధంగా రాత్రి 10 గంటలకు బదులు 9 గంటలకే వైన్ షాపులు మూసివేయడం, వైన్ షాపుల్లోని సరుకు నిల్వలను బార్ షాపుల్లో అమ్మకం చేయటం, వైన్ షాపులకు అనుబంధంగా బార్లలో వలె రెస్టారెంట్‌తో పాటు ఇతర ఏర్పాట్లు చేయడం వంటి విషయాలకు సంబంధించి పూర్తి వివరాలు సమర్పించాలని మెమోలో కోరారు. ఇదిలా ఉండగా పట్టణంలోని 9 బార్ షాపులలో ఎక్సైజ్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఎక్సైజ్ అధికారుల నిఘా నేపథ్యంలో వైన్ షాపులు యథావిధిగా రాత్రి 10 గంటల వరకు తెరిచే ఉంటున్నాయి.

ప్రతి రైతు నీటికుంట ఏర్పాటు చేసుకోవాలి

● ఎంపీడీవో హేమలతాదేవి



కొండవీడులో సేద్యపు నీటి కుంట శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపీడీవో హేమలతాదేవి, స్థానిక టీడీపీ నాయకులు

యడ్లపాడు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పంటలకు ఉపయోగపడే సేద్యపు నీటికుంటలు ప్రతి రైతు తమ పొలాల్లో ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో హేమలతాదేవి అన్నారు. ఉపాధిహామీ పథకం కింద మండలంలోని కొండవీడు గ్రామానికి చెందిన కల్యాణం రాఘవయ్య పొలంలో ఏర్పా టు చేయనున్న సేద్యపు నీటికుంటకు ఎంపీడీవో స్థానిక టీడీపీ నాయకులతో కలసి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పథకం క్రింద రైతుల పొలాల్లో సేద్యపు నీటి కుంలను ఏర్పాటు చేస్తుందన్నారు. సేద్యపు నీటి కుంటలతో వర్షపు నీరును నిల్వ చేసుకోవడంతోపాటు ఆ నీటిని అవసరమైనప్పుడు పంటలకు వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో టీపీ మాధవి, ఏపీవో సుందరరావు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

● **నాదెండ్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) :** రైతులు వర్షపు నీటిని నిల్వ చేసుకొనేందుకు నీటి కుంటలు ఏర్పాటు చేసుకుంటే ఉపయోగంగా ఉంటుందని ఎంపీడీవో ఎస్ స్వరూపరాణి అన్నారు. నాదెండ్లకి చెందిన రైతు బ్రహ్మం వ్యవసాయ భూమిలో నిర్వహిస్తున్న సేద్యపు నీటి కుంట పనులను ఆమె ప్రారంభించారు. మండలపరిధిలో 132 నీటికుంటల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఏపీవో, సిబ్బంది ఉన్నారు.

రీ సర్వేతో భూసమస్యలకు పరిష్కారం

● తహసీల్దార్ రమేష్‌కుమార్

నూజెండ్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రీ సర్వే ద్వారా రైతుల భూసమస్యల పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ జీ రమేష్‌కుమార్ అన్నారు. మండలంలోని పాత ఉప్పలపాడులో శనివారం రైతులతో రీ సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ త్రిపురాపురం రీసర్వే పూర్తయిన వెంటనే రెండో విడతగా ఉప్పలపాడు, తలార్లపల్లి గ్రామాల్లో రీ సర్వే పనులు ప్రారంభిస్తామన్నారు. భూముల రీసర్వేకు గ్రామానికి వచ్చిన అధికారులకు సహకరించి తమ భూముల వివరాలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డీటీ తహసీల్దార్ బాలవెంకటేశ్వర్లు, వీఆర్‌వో లాల్‌సింగ్‌నాయక్, గ్రామ సర్వేయర్ రాము, సచివాలయ సిబ్బంది, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

కేజీబీవీలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

రొంపిచర్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంతగుడిపాడు కేజీబీవీ పాఠశాలలో శనివారం కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్‌పై విద్యార్థినులకు శనివారం అవగాహన సదస్సు జరిగింది. కౌన్సిలర్ శాంతి వర్దన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పయనించాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమాజంలో ఎలా మెలగాలో నేర్పారు. జీవితంలో ఉన్న తస్థాయికి ఎదిగేందుకు విద్యార్థి దశ కీలకమన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బాల శౌరీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీ4 సర్వేతో పేద కుటుంబాలకు ప్రయోజనం

● ఎంపీడీవో స్వరూపరాణి

నాదెండ్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పీ - 4 సర్వేతో దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న పేద కుటుంబాలకు ప్రయోజనమని ఎంపీడీవో స్వరూపరాణి అన్నారు. గణపవరంలో శనివారం జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మార్చి 1 నుంచి 18వ తేదీ వరకు జరిగిన సర్వే 99 శాతం పూర్తయిందన్నారు. ఇంటింటికి వెళ్లి కుటుంబసభ్యుల వివరాలు, ఆదాయం, ఆస్తులు తదితర వివరాలను సేకరించామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

వేలూరులో బెల్టు షాపులపై ఎక్సైజ్ పోలీసుల ఆరా

చిలకలూరిపేట, మార్చి 22(ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం వేలూరులో మద్యం బెల్టు షాపులపై గ్రామస్థులు నరసరావుపేటలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంటనే ఈ ఫిర్యాదుపై స్పందించి స్థానిక ఎక్సైజ్ పోలీసులను వివరణ కోరారు. ఎక్సైజ్ పోలీసులు హుటాహుటిన ఆ గ్రామానికి వెళ్లి బెల్టు షాపుల విషయంపై ఆరా తీస్తున్నారు. గ్రామంలో సుమారు 8 వరకు బెల్టు షాపులు ఉన్నట్టుగా సమాచారం.

ఎక్సైజ్ అధికారులకు బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకుల ఫిర్యాదు

నర్సరావుపేట లీగల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలో వైన్ షాపుల తీరుపై పట్టణంలోని 17బార్ అండ్ రెస్టారెంట్లకు చెందిన యజమానులు శనివారం నరసరావుపేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. శనివారం పట్టణంలోని 17 బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్లు రెస్టారెంట్లకు తాళాలు వేసి తీసుకెళ్లి ఎక్సైజ్ సీఐ సోమయ్యకు ఇవ్వబోయారు. వైన్ షాపు నిర్వాహకులు నిబంధనలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని రెస్టారెంట్ల నిర్వాహకులకు తెలిపారు. దీంతో వారు శాంతించి వెళ్లిపోయారు.

● బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులైన చల్లా శ్రీను వీరారెడ్డి, నారాయణ, తదితరులు మాట్లాడుతూ పట్టణంలోని వైన్ షాప్ నిర్వాహకుల తీరువల్ల ఒక్కొక్క బార్ అండ్ రెస్టారెంట్‌కు 9 నెలల నుంచి భారీ స్థాయిలో నష్టపోతున్నారన్నారు. ఎక్సైజ్ అధి కారులు చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయవల సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సోమయ్య మాట్లాడుతూ గత తొమ్మిది నెలల్లో సుమారు 100 బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేశామన్నారు నిబంధనలను అతిక్రమించే వైన్ షాపుల నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సాగర్ నీటితో చెరువులను నింపుతున్న మున్సిపాలిటీ



చెరువులను నింపేందుకై బిగిస్తున్న కొత్త మోటార్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రఫాని



సాగర్ నీటిని మోటార్లతో తోడి చెరువులను నింపుతున్న చిత్రం

చిలకలూరిపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ కాలువ నీటితో చిలకలూరిపేట మంచినీటి చెరువులను నింపుతున్నారు. గ్రావిటీపై కొంత నీరు చెరువుల్లోకి వస్తుండగా కొంత మోటార్లతో తోడి చెరువులను నింపే పనులు చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని శనివారం చెరువుల వద్దకు వెళ్లి నీటి నిల్వలను పరిశీలించారు. వేసవిలో పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటున్నట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనల మేరకు చెరువులను కాల్వ నీటితో నింపేందుకు శాశ్వతంగా 100హెచ్‌పీ మోటార్లను చెరువుల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆ పనులను కూడా ఆయన పరిశీలించారు. మున్సిపల్ ఏఈ శ్రీనివాసరావు ఆయన వెంట ఉండి వివరాలు తెలిపారు.

బాధితుల వాంగ్మూలం నమోదు

నరసరావుపేట లీగల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): సాయి సాధన చిట్‌ఫండ్ నిర్వాహకుడు పాలడుగు పుల్లారావుపై నమోదైన కేసులో బాధితుల వాంగ్మూలాలు నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ మేరకు శనివారం సిట్ బృందం మొదటి పట్టణ పోలీస్ స్టేషన్లో సుమారు 45 మంది బాధితుల వాంగ్మూలాలను నమోదు చేసుకున్నారు. దీంతో ఇప్పటివరకు 370మంది బాధితులు వాంగ్మూలాలను సిట్ బృందానికి ఇచ్చారు. సుమారు ఇంకా 130 మంది బాధితులు తమ వాంగ్మూలాలను ఇవ్వాల్సి ఉందని సిట్ బృందం సభ్యులు తెలిపారు. బాధితుల అందరి వాంగ్మూలాలు నమోదు చేసే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

మద్యం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ



వెల్లటూరు మద్యం దుకాణం తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

బొల్లాపల్లి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లటూరులో ఉన్న గణేష్ వైన్స్, బొల్లాపల్లిలోని పరమేశ్వర వైన్స్ షాపులను ఈపూరు ఎక్సైజ్‌శాఖ అధికారులు శనివారం పరిశీలించి రసాయన పరీక్షలకు పంపిం చుటకు ఒక్కొక్క మద్యం దుకాణం నుంచి ఒక్కొక్క మద్యం సీసాను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్‌శాఖ అధికారి డీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం దుకాణ లైసెన్స్ దారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, నిర్దేశిత సమయంలోనే మద్యం దుకాణాలను నడపాలని, ఎమ్మార్పీకే మద్యం విక్రయించాలని, మద్యం లూజుగా విక్రయించడం నేరమన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో సారాయి కేసులో ఉన్న ముగ్గురిని బొల్లాపల్లి తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారన్నారు. కార్యక్రమంలో కే శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

చిలకలూరిపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 7వ వార్డులో కుమ్మరి కాలనీలో గల డాక్టర్ మరి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ చెమిటిగంటి పార్వతీదేవి పాల్గొన్నారు. అనంతరం తరగతుల వారీగా వివిధ పోటీల్లో విజేతలైన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

నీటివనరుల సంరక్షణ ప్రజలందరి బాధ్యత

● బాలవికాస ప్రతినిధి రాజు



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న బాలవికాస ప్రతినిధులు

మతుకుమల్లి(శావల్యాపురం), మార్చి 22(ఆంధ్రజ్యోతి): నీటి వనరుల పరిరక్షణను ప్రజలంతా బాధ్యతగా తీసుకొని భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని బాలవికాస స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులు రాజు, గణేష్ అన్నారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలవికాస సేవాసంస్థ ఆధ్వర్యంలో మండలంలోని మతుకుమల్లి గ్రామంలో జడ్పీ పాఠశాల విద్యార్థులతో శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం నీరు పొదుపుగా వాడుతామని, వర్షపునీరు భూమిలో ఇంకేలా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించి వర్షపునీరు భూమిలో ఇంకేలా చూడాలన్నారు. బాలవికాస ప్రతినిధులు విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందజేశారు. సర్పంచ్ యలగాల బసవయ్య, పంచాయతీ కార్యదర్శి బాలపరమేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన సదస్సు

చిలకలూరిపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పోక్సో చట్టం గురించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అయిన జడ్జి కే నరేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల రక్షణ కోసం ఈ చట్టాన్ని రూపొందించారని చెప్పారు. 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులు, నేరాలను నివారించేందుకు చట్టంలో ఉన్న పలు శిక్షా నిబంధనలు ఉన్నాయని చెప్పారు. బాధితులు తమ గోప్యతను ఏవిధంగా కాపాడుకోవాలో ఆయన వివరించారు. ఈ సదస్సులో ఎంపీడీవో కే శ్రీనివాసరావు, ఎంపీపీ దేవినేని శ్రీనివాసరావు, ఎస్ఐ శివరామకృష్ణ, సీడీపీవో శాంతకుమారి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

వివిధ ప్రదేశాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు

నరసరావుపేట లీగల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్లో గల లూథరన్ అంధుల పాఠశాలలో నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా స్థానిక ప్రధాన సీనియర్ సివిల్ న్యాయాధికారి కే మధుస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం పొందే విధివిధానాలను వివరించారు. విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. కాగా పట్టణంలోని పెద్ద చెరువులో గల కస్తూర్బా విద్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో అదనపు సీనియర్ సివిల్ అధికారి నక్క లావణ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మహిళల హక్కులు, పోక్సో చట్టం, బాల వివాహ నిషేధ చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో వసతి గృహ నిర్వాహకులు, పాఠశాల సిబ్బంది, న్యాయవాదులు పారా లీగల్ వలంటీర్లు, మొదటి పట్టణ ఎస్ఐ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు ఉల్లాస్ పరీక్ష సామగ్రి పంపిణీ

శావల్యాపురం, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా నిరక్ష్యరాస్యులను ప్రోత్సహించి వారికి రాయడం, చదవడం నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. జిల్లా వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో వెలుగు సిబ్బంది ద్వారా 2నెలలుగా చదవడం, రాయడం నేర్చుకొన్న మండలంలోని 390 మంది నిరక్షరాస్యులకు ఆదివారం పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఇచ్చిన ఉల్లాస్ పరీక్ష సామగ్రిని ఎంపీడీవో శనివారం వీవోఏలకు అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 15గ్రామ పంచాయతీల్లోని నిరక్షరాస్యులను ప్రతి 10మందిని ఒక బ్యాచ్‌గా విభజించి 39 బ్యాచ్‌లకు వీవోఏలు విద్యను బోధించారని, మండలంలోని 39 ప్రాథమిక పాఠశాలల్లో ఆదివారం పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని, వీలైన టైంలో అభ్యర్థులు వెళ్లి పరీక్షలు రాయవచ్చన్నారు. టీం లీడర్‌గా ఎంపీడీవో, టీం సభ్యులుగా ఎంఈవో, ఏపీఎం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లుగా వ్యవహరిస్తారని, సీసీలు పరీక్షలను పర్యవేక్షిస్తారని చెప్పారు.

ఆటో డ్రైవర్లకు డ్రగ్స్‌పై అవగాహన

చిలకలూరిపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కళామందిర్ సెంటర్లో శనివారం ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లకు అర్బన్ పోలీసులు డ్రగ్స్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ పి.రమేష్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ గంజాయి మత్తులో పడి తమ జీవితాలని సర్వనాశనం చేసుకుంటున్నారన్నారు. సమాజం నుంచి డ్రగ్స్‌ను పూర్తిగా దూరం చేసి యువత భవిష్యత్తుకు బంగారుబాట వేయాలని కోరారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

నూజెండ్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ జీ రమేష్‌కుమార్ తెలిపారు. శనివారం రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌వోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులందరూ పాల్గొనే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి ప్రజలు వినతి పత్రాలు, దరఖాస్తులు చేసుకొనే విధంగా గ్రామాల్లో చైతన్య పరచాలన్నారు.

ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

నరసరావుపేట రూరల్, మార్చి 22, (ఆంధ్రజ్యోతి): శాలివాహన శక సృష్టికర్త అయిన శాలివాహన చక్రవర్తి జయంతిని శనివారం మండలంలోని కోటప్పకొండలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.